# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 136, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం -28 - జూలై - 2025


# పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యంత అనుకూలం: చంద్రబాబు

- ★ డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీలో విస్తృత అవకాశాలు
- ★ సింగపూర్‌లో భారత హై కమిషనర్‌తో భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ★ సింగపూర్‌లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్న హైకమిషనర్ శిల్పక్ ఆంబులే
- ★ ఏపీలో పెట్టుబడులకు సింగపూర్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడి




అమరావతి: పోర్టులు, గ్రీన్ ఎనర్జీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ లో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. సింగపూర్ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా ప్రోగ్రెసివ్ పాలసీలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో అక్కడి భారత హై కమిషనర్ శిల్పక్ ఆంబులేతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

సీబీఎన్ బ్రాండ్ కు ప్రత్యేక గుర్తింపు..

సింగపూర్ ప్రభుత్వంలో, పారిశ్రామిక వేత్తల్లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని భారత హై కమిషనర్ ఆంబులే ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు. వివిధ రంగాల్లో సింగపూర్ సాధించిన ప్రగతి, వృద్ధి, ఆ దేశంలో అమలుచేస్తున్న ప్రభుత్వ పాలసీలు, సింగపూర్‌లో భారతీయుల కార్యకలాపాల గురించి భారత హై కమిషనర్ సీఎంకు వివరించారు. ఆరోగ్య రంగం, గ్రీన్ హైడ్రోజన్, ఏవియేషన్, సెమి కండక్టర్స్, పోర్టులు, పారిశ్రామిక రంగాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలను తెలియజేశారు. భారత్ తో సింగపూర్ ప్రభుత్వం మంచి సంబంధాలను కలిగి ఉందని వివరించారు.

## మరోసారి ఒకే వేదికపైకి థాకరే బ్రదర్స్!




ఢిల్లీ: రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఎవరూ ఉండరని చెబుతుంటారు. అది నిజమేనని మరోసారి రుజువైంది. 2005లో విడిపోయాక ఇటీవలి వరకు ఒకరిపై ఒకరు నిప్పులు చెరుగుకున్న థాకరే బ్రదర్స్ మళ్లీ ఒక్కటయ్యారు! దాదాపు 20 ఏళ్ల తర్వాత ఉద్ధవ్ థాకరే, రాజ్ థాకరే ఇటీవల ఒకే వేదికను పంచుకున్నారు. మహారాష్ట్ర సర్కారు త్రిభాషా విధానానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి

## ఏనుగుల దాడిలో రైతు మృతి పట్ల పవన్ కల్యాణ్ విచారం




- చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడిలో రైతు మృతి... పవన్ కల్యాణ్ స్పందన
- పరిహారం చెల్లించాలని అధికారులకు సూచన
- తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం

## ఐదేళ్లలో ఎంత నష్టం జరిగిందో అంతకు వడ్డీతో కలిపి తీసుకువస్తాం




- ❖ సింగపూర్ లో తెలుగు డయాస్పోరాతో మంత్రి నారా లోకేశ్ సమావేశం
- ❖ రాష్ట్ర పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కష్టపడుతోందని వెల్లడి
- ❖ సింగపూర్ ను ఆదర్శంగా తీసుకుని కొత్త విధానాలు అమలు చేస్తున్నామని స్పష్టీకరణ

అమరావతి: ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ ఎంతలా నాశనమైందో మీకు తెలుసు... రాష్ట్ర పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడుతోందో మీరంతా చూస్తున్నారు.... చంద్రబాబు గారి పట్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న నమ్మకమే మన పెట్టుబడి... మన రాష్ట్రంలో ఉన్న అవకాశాలను ప్రచారం చేసి పెట్టుబడులు రాబడదామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. సింగపూర్ ఓవిస్ ఆడిటోరియంలో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేశ్ అతిథిగా విచ్చేశారు.

## రాష్ట్రంలో భాజపా బలోపేతానికి కృషి



చిన్నచౌక్ (కడప): ప్రతి కార్యకర్తను పలకరించి రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ అన్నారు. ఆయన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత జిల్లా పర్యటనలను కడప జిల్లా నుంచి ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ఇవాళ ఉదయం కడపలోని వాయుపుత్ర టీ స్టాల్ వద్ద చాయి పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులు, పార్టీ నాయకులతో మాట్లాడి జిల్లాలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు ఆయనను సన్మానించారు. పార్టీ బలోపేతానికి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తానని తిరుమల తిరుపతి తొలి గడప కడప నుంచి తన పర్యటనకు శ్రీకారం చుడుతున్నానని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ డబ్బులు చాలామంది రైతుల ఖాతాలో పడలేదని గత ప్రభుత్వం వైఫల్యం వల్ల కాస్త ఆలస్యమైందని తెలిపారు. త్వరలోనే సుఖీభవ డబ్బులను కూటమి ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తుందని

## సిట్ దూకుడుతో మారుతున్న లెక్కలు..! జగన్ అనూహ్య నిర్ణయం..!




అమరావతి: ఏపీలో మద్యం స్కాం దర్యాప్తులో సీఐడీ సిట్ విభాగం దూకుడు ప్రదర్శిస్తోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిందని చెబుతున్న ఈ స్కాంలో కీలక నిందితుల్ని అరెస్టు చేసి జైలుకు పంపింది. అక్కడితో ఆగకుండా ఈ మొత్తం స్కాంకు కీలకమని చెబుతున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ అరెస్టుకు సంకేతాలు ఇస్తోంది. దీనిపై ఇప్పటికే రాష్ట్రంలో తీవ్ర చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో జగన్ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మద్యం స్కాంలో తనకు అత్యంత సన్నిహితుడైన

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలుపై మంత్రుల సమీక్ష




పాల్వంచ: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రులు సమీక్ష నిర్వహించారు. అధికారులతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. జిల్లాలో వర్షాల పరిస్థితి, ముంపు ప్రాంతాల్లో తలెత్తుతున్న సమస్యలు, సీజనల్ వ్యాధుల వ్యాప్తి, రైతులకు ఎరువుల లభ్యత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, రేషన్ కార్డుల పంపిణీ తదితర అంశాలపైనా చర్చించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..




### రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలి: హరీశ్ రావు

- నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజనింగ్
- అస్వస్థతకు గురైన బాలికలు
- బాలికలను పరామర్శించిన హరీశ్ రావు




### కేటీఆర్ గురించి సీఎం రమేశ్ చెప్పింది నిజమే: బండి సంజయ్

- కేటీఆర్, సీఎం రమేశ్ మధ్య మాటల యుద్ధం
- తన వల్లే కేటీఆర్ సిరిసిల్లలో గెలిచాడన్న సీఎం రమేశ్
- సీఎం రమేశ్ తో కేటీఆర్ చర్చకు సిద్ధంగా ఉండాలన్న బండి సంజయ్

# కర్రు కాల్చి వాత పెట్టాలి.. రేవంత్ ప్రభుత్వానికి కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్

- ▶▶ ఈసారి జరిగే ఎన్నికల్లో సామాజిక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు
- ▶▶ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని బంపర్ మెజార్టీతో గెలిపిస్తేనే రేవంత్ ప్రభుత్వం సెట్ రైట్ అవుతుంది
- ▶▶ ఆరు గ్యారంటీలు ఎక్కడ అని కాంగ్రెస్ నేతలను గల్లా పట్టి ప్రశ్నించాలి
- ▶▶ బీసీలకు న్యాయం చేసేది కేసీఆర్ ఒక్కరే
- ▶▶ 'తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డలకు రేవంత్ ప్రభుత్వం రూ. 50 వేలు బాకీ ఉంది




హనుమకొండ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు కోరారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సామాజిక న్యాయం పాటించిందని.. ఈసారి జరిగే ఎన్నికల్లో సామాజిక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ శ్రేణులు స్థానిక ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ ఎన్నికల్లో తమదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని బంపర్ మెజార్టీతో గెలిపిస్తేనే రేవంత్ ప్రభుత్వం సెట్ రైట్ అవుతుందని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు మంచిగా పనిచేస్తారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు సమ్మక్క- సారక్క, రాణి రుద్రమ వారసులు అయిన వరంగల్ ఆడబిడ్డలు కర్రు కాల్చి వాత పెట్టాలని హెచ్చరించారు. మొన్న పార్లమెంటు ఎన్నికలప్పుడు రైతుబంధువేసి ఇప్పుడు పంచాయతీ ఎలక్షన్స్ ఉన్నాయని మళ్లీ రైతుబంధు వేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ కండువా కప్పుకుని మీ ఇంటికి వచ్చే బీఆర్ఎస్ కేడర్‌ను కేసీఆరే వచ్చారని భావించి కడుపులో పెట్టుకొని ఆశీర్వదించాలని కోరారు మాజీ మంత్రి కేటీఆర్.

ఆరు గ్యారెంటీలు ఎక్కడ..

రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని

## ఆగస్టు 23 నాటికి సలహాలు, సూచనలు పంపండి: ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 23వ తేదీన నేషనల్ స్పేస్ డే సందర్భంగా ప్రజలు సలహాలు, సూచనలు పంపాలని పిలుపునిచ్చారు. ఇందుకు నమో యాప్‌ను వాడుకోవాలన్నారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారని మోదీ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ 124వ మన్‌కీ బాత్ కార్యక్రమం నేడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో మోదీ.. ఇటీవల కాలంలో భారత్‌లో




## తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు

ఢిల్లీ: తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేగింది. అయితే, విస్తృత తనిఖీల అనంతరం ఇది తప్పుడు బెదిరింపు అని తేలింది. ముఖ్యమంత్రి నివాసంపై దాడికి బెదిరించిన గుర్తు తెలియని వ్యక్తి కోసం పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టారు. ఆదివారం ఉదయం చెన్నైలోని పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఒక అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి చెన్నైలోని అల్వార్‌పేటలో ఉన్న ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసంలో బాంబు పెట్టినట్లు తెలిపాడు.




## జన్ సురాజ్ ఓట్లు చీల్చే పార్టీ.. కానీ ట్విస్ట్ ఉంటుంది

పాట్నా: ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటంతో పార్టీల ప్రచార వేడి క్రమంగా పెరుగుతోంది. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్తగా పేరుతెచ్చుకుని కొద్దికాలం క్రితం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ప్రశాంత్ కిషోర్ తన రాజకీయ పార్టీ 'జన్ సురాజ్' పై గట్టి అంచనాలే పెట్టుకున్నారు. తాజాగా ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ 'జన్ సురాజ్'ను 'ఓట్లను చీల్చే' పార్టీగా అభివర్ణించారు. కానీ ఇందులో ఒక ట్విస్ట్ కూడా ఉంటుందన్నారు. 'జన్ సురాజ్ ఓట్లను చీల్చే పార్టీ. కానీ మేము చాలా ఓట్లు చీల్చుకుంటాం..



# మరోసారి ఒకే వేదికపైకి థాకరే బ్రదర్స్!

మొదటి పేజి తరువాయి

మహారాష్ట్ర సర్కారు త్రిభాషా విధానానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఈ అన్నదమ్ములిద్దరూ హాజరయ్యారు. ఇవాళ ఉద్ధవ్ థాకరే పుట్టినరోజు సందర్భంగా మాతోశ్రీ నివాసంలో వీరిద్దరూ మరోసారి భేటీ అయ్యారు. దివంగత బాల్ థాకరే కుర్చీకి నమస్కరించి, నివాళులు అర్పించారు. అనంతరం బాల్ థాకరే చిత్రం పటం ముందు నిల్చుని ఫొటోలకు పోజులిచ్చారు. తన సోదరుడు ఉద్ధవ్ థాకరేకు రాజ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియపేశారు. వీరి కలయికతో అభిమానుల ఆనందం అంతా ఇంతా కాదు. శివసేన యూబీటీ వర్గానికి ఉద్ధవ్ థాకరే నాయకత్వం వహిస్తుండగా... మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన పార్టీకి రాజ్ థాకరే అధ్యక్షుడిగా ఉన్నారు.

# తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు

మొదటి పేజి తరువాయి

కాల్ చేసిన వ్యక్తి చెన్నైలోని అల్వార్‌పేటలో ఉన్న ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసంలో బాంబు పెట్టినట్లు తెలిపాడు. ఈ సమాచారం అందిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే చెన్నై నగర పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, స్నిఫర్ డాగ్‌లతో ముఖ్యమంత్రి నివాసానికి చేరుకున్నారు. నివాసం లోపల, బయట అణువణువు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పరిసర ప్రాంతాల్లోని భద్రతను కూడా కట్టుదిట్టం చేశారు. బాంబు డిటెక్షన్, డిస్పోజల్ బృందాలు సుమారు గంటన్నర పాటు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి. సుదీర్ఘ తనిఖీల అనంతరం, ఎలాంటి పేలుడు పదార్థాలు లేదా అనుమానాస్పద వస్తువులు లభ్యం కాలేదు. ఇది కేవలం నకిలీ బెదిరింపు కాల్ అని అధికారులు నిర్ధారించారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ తప్పుడు బెదిరింపు కాల్ వెనుక ఎవరున్నారనే దానిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాల్ చేసిన ఫోన్ నంబర్ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసానికి మాత్రమే కాకుండా, ఇటీవల తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ నివాసానికి కూడా ఇలాంటి బాంబు బెదిరింపు కాల్ వచ్చిందని పోలీసులు వెల్లడించారు. అది కూడా తప్పుడు కాల్ అని తేలింది. ఈ రెండు ఘటనల మధ్య ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జన్ సురాజ్ ఓట్లు చీల్చే పార్టీ.. కానీ ట్విస్ట్ ఉంటుంది

మొదటి పేజి తరువాయి

'జన్ సురాజ్ ఓట్లను చీల్చే పార్టీ. కానీ మేము చాలా ఓట్లు చీల్చుకుంటాం..అంతిమంగా ఎన్నికల్లో గెలుస్తాం' అని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. తమ పార్టీ రాష్ట్ర రాజకీయ డైనమిక్స్‌లో గణనీయంగా మార్పులు తీసుకువస్తుందని చెప్పారు. జన్ సురాజ్ ప్రభావంతో చిన్న పార్టీల వర్కర్లు, సపోర్ట్ బేస్ ఇప్పటికే తమ క్యాంపులోకి వచ్చేసిందని, చిన్న పార్టీలు ఉనికి కోల్పోయినందున వాటి గురించి ప్రజలు చర్చించుకోవడం మానేశారని అన్నారు. ప్రస్తుతం బీహార్‌లో రాజకీయ సంభాషణలన్నీ ఆర్జేడీ సారథ్యంలోని కూటమి, బీజేపీ-జేడీయూ కూటమి, జన్ సురాజ్ చుట్టూనే నడుస్తున్నాయని తెలిపారు.

జేడీయూకు దెబ్బ

రెండో దెబ్బ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జేడీయూపై పడుతుందని, జేడీయూ కార్యకర్తలు, మద్దతుదారులు, ఓటర్లు పెద్ద సంఖ్యలో జన్ సురాజ్ వైపు మళ్లుతున్నారని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. జన్ సురాజ్ ఊపు ఇదేవిధంగా కొనసాగితే మూడో దెబ్బ బీజేపీపై పడుతుందని అన్నారు. రెండు రకాల బీజేపీ మద్దతుదారులు జన్‌సురాజ్ వైపు మొగ్గుచూపుతున్నారని, నాయకత్వంపైన, లోకల్ స్థాయిలో పనితీరుపై భ్రమలు తొలగిపోయిన వారు, పైస్థాయిలో మోదీ బాగా పనిచేస్తున్నప్పటికీ రాష్ట్ర స్థాయిలో వైవిధ్యం కోరుకుంటున్న వారు ఈ జాబితాలోకి వస్తారని చెప్పారు. ముస్లిం ఓటు బ్యాంకు సంప్రదాయంగా లాలూ ఆర్జేడీకి విధేయంగా ఉంటుందని, 30 ఏళ్లుగా ఇదే జరుగుతోందని, అయితే వారంతా ఇప్పుడు తమ వైపు మళ్లే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రశాంత్ కిషోర్ తీసుకువచ్చిన 'జన్ సురాజ్' ఉద్యమం రాష్ట్ర ప్రజలను ఆకర్షించిందనే చెప్పాలి. అయితే, ఇదంతా ఓట్లుగా మార్చుకోగలదా ఆనే ప్రశ్న కూడా ఉంది. ప్రశాంత్ కిషోర్ నిజాయితీ, అట్టడుగు స్థాయి నుంచి చేపడుతున్న ప్రచారం బీహార్ రాజకీయాలపై ఏమేరకు ప్రభావం చూపనుందనే చర్చ కూడా జరుగుతోంది. ఆర్జేడీ సారథ్యంలోని మహాఘట్‌బంధన్, ఎన్డీయే కూటమి మధ్య పొత్తులు ఖరారై పోటీ రెండు కూటముల మధ్యే ఉంటుందని అనుకుంటున్న తరుణంలో జన్ సురాజ్ తెరపైకి వచ్చింది. దీంతో ప్రధాన పార్టీల సంప్రదాయ ఓట్ బ్యాంకును ఆ పార్టీ ఏమేరకు గండికొట్టనుందనేది ఆసక్తికరంగా మారుతోంది.

# కేటీఆర్ గురించి సీఎం రమేశ్ చెప్పింది నిజమే: బండి సంజయ్

హైదరాబాద్: బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని, సిరిసిల్ల టికెట్ రావడానికి సీఎం రమేశ్ కేటీఆర్‌కు ఆర్థికంగా సాయం చేశారని, దాని వల్లే కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యారని బండి సంజయ్ అన్నారు. సీఎం రమేశ్ తో చర్చకు సిద్ధంగా ఉండాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. కరీంనగర్‌లో చర్చకు వేదిక తానే ఏర్పాటు చేస్తానని, మధ్యవర్తిత్వం కూడా వహిస్తానని చెప్పారు. కేటీఆర్ వాడిన భాషను తీవ్రంగా తప్పుబట్టిన బండి సంజయ్, కేటీఆర్ భాషను మార్చుకోవాలని, లేదంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీఆర్ఎస్‌ను "తండ్రి, కొడుకు, అల్లుడు" పార్టీగా అభివర్ణించిన బండి సంజయ్, బీఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిందని, బీజేపీలో విలీనం అయ్యే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూములు, ఓ రోడ్ కాంట్రాక్టు విషయంలో కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేయగా... సీఎం రమేశ్ అంతకు రెట్టింపు స్థాయిలో స్పందించడం తెలిసిందే. ఎన్నికల్లో కేసీఆర్ టికెట్ ఇవ్వకపోతే, కేటీఆర్ తన వద్దకు వచ్చి వాపోయాడని సీఎం రమేశ్ వెల్లడించారు. దాంతో తాను జోక్యం చేసుకుని కేటీఆర్ కు టికెట్ ఇప్పించానని సీఎం రమేశ్ సంచలన ఆరోపణలు చేశారు. ఇది నిజం కాదని కేటీఆర్ చెప్పగలరా? అని సవాల్ విసిరారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలుపై మంత్రుల సమీక్ష

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గతేడాది మాదిరిగా ముంపు పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో తాత్కాలిక నివాస శిబిరాలను సిద్ధం చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్యశాఖ సన్నద్ధంగా ఉండాలని.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఔషధాలు, అవసరమైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని.. ఇసుక సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులో పూర్తికావాలన్నారు.

# రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలి

హైదరాబాద్: నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలిక వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ జరగడంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు స్పందించారు. ఫుడ్ పాయిజన్ కు గురై చికిత్స పొందుతున్న బాలికలను హరీశ్ రావు నేడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలని స్పష్టం చేశారు. "గతంలోనూ ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరిగితే, మరోసారి ఇలాంటివి చోటుచేసుకుంటే చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు... మరి ఉయ్యాలవాడ ఘటన ఎలా జరిగింది? సీఎం ఆదేశాలు అధికారులు పాటించడం లేదా? ఢిల్లీకి వెళ్లడానికి దొరికిన సమయం, విద్యార్థుల సమస్యలపై మాట్లాడేందుకు దొరకదా? ఫుడ్ పాయిజనింగ్ అంశాన్ని అసెంబ్లీలో చర్చకు పెట్టాలి... మానవ హక్కుల కమిషన్, హైకోర్టు వీటిని సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలి... రేవంత్ రెడ్డీ... మాపై కోపం ఉంటే మమ్మల్ని జైల్లో పెట్టండి... అంతేగానీ విద్యార్థుల భవిష్యత్ తో ఆడుకోకండి" అంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

# ఆగస్టు 23 నాటికి సలహాలు, సూచనలు పంపండి: ప్రధాని మోదీ



మొదటి పేజి తరువాయి

విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో మోదీ.. ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని.. అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఇటీవల శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్‌కు వెళ్లి.. భూమిపైకి చేరుకోగానే దేశమంతా ఆనందంతో, గర్వంతో నిండిపోయిందని పేర్కొన్నారు. చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం పిల్లలు సైతం స్పేస్ సైన్స్‌పై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇన్‌స్పైర్ మనక్ అభియాన్ గురించి మాట్లాడారు. ఈ పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమమని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఓ కొత్త ఆలోచనతో వస్తారని.. ఇప్పటి వరకు ఇందులో లక్షలాది మంది చేరారన్నారు. భారత్‌లో ఐదేళ్ల క్రితం దేశంలో 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. దీన్ని ఎలా జరుపుకుంటారు? కొత్త ఆలోచనలను నమో యాప్ ద్వారా తనకు తెలియజేయాలని కోరారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారన్నారు. ఇటీవలి ఇంటర్నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌లో దేవేష్ పంకజ్, సందీప్ కూచి, దేవదత్ ప్రియదర్శి, ఉజ్వల్ కేసరీలు మెడల్స్ సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చారన్నారు. అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో భారత విద్యార్థులు మూడు బంగారు, రెండు వెండి, ఒక కాంస్య పతకాన్ని గెలిచారన్నారు. ముంబైలో వచ్చే నెల జరుగబోయే ఆస్ట్రానమి, ఆస్ట్రోఫిజిక్స్ ఒలింపియాడ్ జరుగునుందని చెప్పారు. ఇది అతిపెద్ద ఒలింపియాడ్ అవుతుందన్నారు. భారత్ ఇప్పుడు ఒలింపిక్స్, ఒలింపియాడ్‌లో ముందుకెళ్తోందన్నారు.

# పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యంత అనుకూలం: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



భారత్ తో సింగపూర్ ప్రభుత్వం మంచి సంబంధాలను కలిగి ఉందని వివరించారు. భారత్‌లో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని భారత హైకమిషనర్ ఏపీ ముఖ్యమంత్రికి తెలిపారు.

అమరావతి ప్రాజెక్టులో సింగపూర్..

గతంలో సింగపూర్‌తో కలిసి అమరావతి ప్రాజెక్టును చేపట్టామని.. కొన్ని కారణాల వల్ల రాజధాని ప్రాజెక్టు నుంచి సింగపూర్ వైదొలిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. 2019-24 మధ్య జరిగిన పరిణామాలు దీనికి కారణమయ్యాయన్నారు. ప్రస్తుతం తన పర్యటనలో గతంలో జరిగిన అపోహల్ని తొలగించి రికార్డులను సరిచేసేందుకు ప్రయత్నిస్తానని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

పెట్టుబడుల కోసం కొత్త పాలసీలు తెచ్చాం..

వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీలోని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త పాలసీలను, అవకాశాలను చంద్రబాబు భారత హై కమిషనర్‌కు వివరించారు. ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే విశాఖలో ఎన్టీపీసీ, కాకినాడలోనూ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు పట్టాలెక్కాయని సీఎం వివరించారు. ఇండియా క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతిలో తొలి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్టు సీఎం తెలియజేశారు. విశాఖలో దిగ్గజ ఐటీ కంపెనీ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని తెలిపారు.

డిఫెన్స్ సంస్థలకు రాయలసీమ అనుకూలం..

రాయలసీమలో డిఫెన్సు, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ సంస్థల ఏర్పాటుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. సింగపూర్ నుంచి భారత్ కు పెట్టుబడులు రావాలని దీనికి ఏపీ గేట్ వేగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఏపీలో పెట్టుబడులకు అవసరమైన సహకారాన్ని అందించాలని హైకమిషనర్ ఆంబులేను సీఎం చంద్రబాబు కోరారు. మరోవైపు సింగపూర్‌లో 83 శాతం మేర పబ్లిక్ హౌసింగ్ ప్రాజెక్టులు ఉన్నాయని భారత హై కమిషనర్ వివరించారు. దీనిపై ఏపీలో చేపడుతున్న హౌసింగ్ ప్రాజెక్టుల గురించి మంత్రి నారాయణ వివరించారు. అలాగే విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, భవిష్యత్ ఆలోచనల్ని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ భారత హై కమిషనర్‌కు వివరించారు. ఏపీలో ఇప్పటికే ఏర్పాటు అవుతున్న ప్రముఖ విద్యా సంస్థల గురించి తెలిపిన మంత్రి ఏపీకి త్వరలో తరలివచ్చే ప్రతిష్టాత్మక విద్యాసంస్థల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని లోకేశ్ స్పష్టం చేశారు.

ఏపీ టెక్ నిపుణులకు ప్రత్యేక డిమాండ్

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టెక్ నిపుణులకు ఆగ్నేయాసియాలో ప్రత్యేకించి సింగపూర్‌లో డిమాండ్ ఉందని భారత హై కమిషనర్ ఆంబులే సీఎం చంద్రబాబుకు వివరించారు. అమెరికా తరహాలోనే ఆగ్నేసియాలోని సింగపూర్ లాంటి దేశాల విద్యార్థులను, టెక్ నిపుణులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ఈ అంశంపై సింగపూర్‌లోని భారత రాయబార కార్యాలయం ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని ముఖ్యమంత్రికి తెలియచేశారు. సింగపూర్ నుంచి ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి ఆయన వివరించారు.

వివిధ రంగాల్లో పెట్టుబడికి అపార అవకాశాలు

ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల ఉత్పత్తి, షిప్ బిల్డింగ్, పోర్టు కార్యకలాపాల నిర్వహణ, డేటా సెంటర్ల ఏర్పాటు, ఫార్మా తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఆసియా పసిఫిక్ దిగ్గజ కంపెనీలు ఎస్టీటీ, కెప్పెల్, కాపిటాల్యాండ్, ఈక్వినిక్స్, పీఎస్ఏ తదితర సంస్థల విస్తరణకు అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏఐ, స్టార్టప్‌లు, వైద్య పరికరాల రంగంలో పరిశోధన, ఏపీ, సింగపూర్ యూనివర్సిటీల మధ్య భాగస్వామ్యం కుదుర్చుకునే అంశంపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, పి.నారాయణ, టీజీ భరత్ తో పాటు ఏపీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో ఎంత నష్టం జరిగిందో అంతకు వడ్డీతో కలిపి తీసుకువస్తాం

మొదటి పేజి తరువాయి



తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేశ్ అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఎంత నష్టపోయిందో, అంతకు అంత వడ్డీతో కలిపి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు.

తెలుగువారిని ప్రపంచపటంలో నిలిపిన చంద్రబాబు

తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని, దానిని నిలబెట్టింది ఎన్టీ రామారావు గారని లోకేశ్ పేర్కొన్నారు. తెలుగువారిని ప్రపంచపటంలో నిలిపింది చంద్రబాబు అని, ఆయనే మన బ్రాండ్ అని అన్నారు. ఐటీ గురించి కొందరు విమర్శించినా, చంద్రబాబు ఇంజినీరింగ్ కళాశాలలను స్థాపించినప్పుడు విమర్శించినా, ఈ రోజు అదే కంప్యూటర్లతో తెలుగువారు ప్రపంచాన్ని శాసిస్తున్నారని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా 30 లక్షల మంది తెలుగు ప్రవాస భారతీయులు ఉండగా, ఫార్ ఈస్ట్‌లో మాత్రమే 3 లక్షల మంది ఉన్నారని, సింగపూర్ సమావేశానికి మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, ఇతర ఫార్ ఈస్ట్ దేశాల నుండి పెద్ద ఎత్తున తెలుగువారు తరలిరావడం మన శక్తికి నిదర్శనమని లోకేశ్ వ్యాఖ్యానించారు.

సీబీఎన్ బ్రాండ్ తో పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాల సృష్టి

ప్రతి దేశానికి, వస్తువుకు ఒక బ్రాండ్ ఉన్నట్లే, ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి అంటే సీబీఎన్ బ్రాండ్ అని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ బ్రాండ్‌తో ప్రపంచంలో ఎక్కడికెళ్ళినా పెట్టుబడులు వస్తాయని, రాష్ట్రానికి పెట్టుబడులు సాధించే తమ ప్రయత్నాలకు ఎన్ఆర్ఐల సహకారం అవసరమని కోరారు. సింగపూర్‌ను ఆదర్శంగా తీసుకుని నూతన పారిశ్రామిక విధానాలు అమలు చేస్తున్నామని, వేగంగా వ్యాపారం చేసేందుకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నామని తెలిపారు. దాదాపు 1000 కిలోమీటర్ల తీర ప్రాంతం, పోర్టులు, విమానాశ్రయాలు, హైవేలు, భూములు వంటి అపారమైన వనరులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని, ఇది పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మారనుందని చెప్పారు. టీసీఎస్, కాగ్నిజెంట్, సత్య, గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీకి వస్తున్నాయని, ఎస్ఆర్ఎం, విట్, అమృత వంటి విద్యాసంస్థలు వచ్చాయని, బిట్స్ పిలానీ త్వరలో రానుందని వెల్లడించారు. "20 లక్షల ఉద్యోగాల కల్పన... ఇదే మన నినాదం... ఇదే మన విధానం" అని లోకేశ్ పునరుద్ఘాటించారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన పిలుపుతో జన్మభూమి కార్యక్రమానికి ఎన్నారైలు అండగా నిలిచారని, ఇప్పుడు జీరో పావర్టీ లక్ష్యంగా చంద్రబాబు తలపెట్టిన పీ4 కార్యక్రమంలో ప్రవాసులు భాగస్వాములు కావాలని కోరారు. పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవాలన్నదే చంద్రబాబు గారి కోరిక అని, ఆరోగ్యవంతమైన, సంపన్నవంతమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ కోసం అందరూ కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. పీ4 లో మార్గదర్శిగా చేరి పేద కుటుంబాలకు ఆసరాగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి, స్కిల్ డెవలప్‌మెంట్

ఆంధ్రప్రదేశ్‌లో 'డబుల్ ఇంజిన్ సర్కార్' నడుస్తోందని, కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్నామని లోకేశ్ తెలిపారు. ఐదేళ్లలో రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వడ్డీతో సహా తిరిగి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఇతర దేశాల్లో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) కంపెనీలను కూడా ప్రోత్సహిస్తామని, ప్రపంచవ్యాప్తంగా 80 శాతం ఉద్యోగాలు ఎంఎస్ఎంఈల ద్వారానే వస్తున్నాయని పేర్కొన్నారు. టీసీఎస్‌లో 35 శాతం తెలుగువారు పనిచేస్తున్నారని, అందుకే ఏపీకి వస్తున్నామని టాటా ఛైర్మన్ చంద్రశేఖరన్ చెప్పారని లోకేశ్ గుర్తు చేశారు. శాసనసభ్యుల్లో 50 శాతం మంది కొత్తవారు ఉన్నారని, మంత్రివర్గంలో 17 మంది కొత్తవారు ఉన్నారని, అందరూ సహకరిస్తే ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ 1గా తయారుచేస్తామని, అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తామని లోకేశ్ అన్నారు. సింగపూర్‌లో ఇంతమంది తెలుగువారు రావడం తన జీవితంలో మర్చిపోలేని రోజని, ఇక్కడున్న వారిలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే తపన కనిపిస్తోందని ఆయన ప్రశంసించారు. ఏపీఎన్ఆర్టీ 2.0ని ప్రారంభించామని, ఎన్ఆర్ఐలకు ఎటువంటి సమస్యలున్నా ఏపీఎన్ఆర్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చివరగా, పహల్గాం దాడిలో వీరమరణం పొందిన మన రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్‌కు నివాళులర్పించాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# కర్రు కాల్చి వాత పెట్టాలి.. రేవంత్ ప్రభుత్వానికి కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి



రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నూరు రోజులు...ఆరు గ్యారంటీలు ఎక్కడ అని కాంగ్రెస్ నేతలను గల్లా పట్టి ప్రశ్నించాలని అన్నారు. ఇవాళ(ఆదివారం జులై 27) పరకాలలో లలితా కన్వెన్షన్ హాల్‌లో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు కుట్టు మిషన్లు, కేసీఆర్ కిట్లని మాజీ మంత్రి కేటీఆర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీలతో సీఎం రేవంత్‌రెడ్డి గారడీ చేశారని.. రూ.4 వేలు పెన్షన్ అన్నారని.. ఎక్కడ వచ్చాయి..? తులం బంగారం, రైతు బంధు రూ.15 వేలు ఎక్కడ అని ప్రశ్నించారు. ఓట్ల సమయంలో రైతుబంధు వేస్తున్నారని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాలని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ అయ్యా జాగీరు కాదని, ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు.ప్రభుత్వ అధికారులు ఆటలాడుతున్నారని విమర్శించారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్‌కు దోచుకోవడమే పని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి రిజర్వేషన్ డ్రామాలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.

బీసీలకు కేసీఆర్ న్యాయం చేశారు...

'నిన్నైనా, రేపైనా బీసీలకు న్యాయం చేసేది కేసీఆర్ ఒక్కరే. కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌లో కాంగ్రెస్ విచ్చలవిడిగా దోపిడికి పాల్పడింది. కాంగ్రెస్ నేతల గుండాయిజంతో పరిశ్రమలు పారిపోయే ప్రమాదం ఉంది. గతంలో బీసీలకు న్యాయం చేశాం, రేపు కూడా బహుజనులకు సరైన ప్రాధాన్యత ఇచ్చేది కేసీఆర్ మాత్రమే. దేశంలోనే అతిపెద్ద కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌లో 25 వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన కీటెక్స్ సంస్థను కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు. మేము చెప్పిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలని కాంగ్రెస్ గుండాయిజంతో పరిశ్రమలు పారిపోయే పరిస్థితి దాపురించింది. కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో కాలువ నిర్మాణానికి జనవరిలో రూపొందించిన రూ.137 కోట్ల అంచనాలని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల ధనదాహంతో రూ.297 కోట్లకు పెరిగాయి. కాలువ నిర్మాణం పేరుతో వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు రూ.167 కోట్లు దోచుకోవాలనుకున్నారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు పరిశ్రమలను తెప్పించి తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని బీఆర్ఎస్ అనుకుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దాన్ని నిలువు దోపిడీ చేసే కుట్రలు చేస్తున్నారు. ప్రశ్నించకపోతే కాంగ్రెస్ నేతలు చేస్తున్న దోపిడీ ఆగదు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అక్రమాలపై నిలదీస్తాం' అని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు.

ఆడబిడ్డలకు రూ. 50 వేలు బాకీ..

'తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డలకు రేవంత్ ప్రభుత్వం రూ. 50 వేలు బాకీ ఉంది. చారాణ కోడికి బారాణ మసాలా అన్నట్లుగా స్వయం సహాయక బృందాలకు రూ.3000 కోట్ల ఇవ్వాల్సిన రేవంత్ ప్రభుత్వం కేవలం రూ. 300 కోట్లు ఇచ్చి సంబరాలు చేసుకోమంటుంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జనవరిలోనే ఎరువులు కొని బఫర్ స్టాక్ చేశాం. అందుకే కేసీఆర్ సీఎంగా ఉన్నన్ని రోజులు యూరియా దుకాణాల ముందు లైన్లో చెప్పులు, ఆధార్ కార్డులు కనిపించలేదు. టైంకి యూరియా, ఎరువులు, విత్తనాలు ఇవ్వలేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పదవిలో ఉండే అర్హత లేదు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తానని రేవంత్‌రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నాడు. పరకాల నియోజకవర్గంలో ఇళ్లు నిర్మించుకున్న 3 వేల మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సతాయిస్తోంది. లబ్ధిదారుల తరపున పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కోర్టుకు పోతే, న్యాయస్థానం చెప్పినా కూడా రేవంత్ ప్రభుత్వం స్పందించడం లేదు. 3000 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు న్యాయం జరిగేదాకా పోరాడుదాం, అసెంబ్లీలో కొట్లాడుతాం' అని మాజీ మంత్రి కేటీఆర్ వెల్లడించారు.

ఆజం జాహీ మిల్లు మూతపడింది..

'తెలంగాణ షాన్‌గా ఉన్న ఆజం జాహీ మిల్లు సమైక్య పాలనలో మూతపడింది. నాటి సమైక్య పాలకులు ఆజం జాహి మిల్లు భూములను అడ్డకి పావు సేరులాగా అమ్ముకున్నారు. ఆజం జాహి మిల్లు మూతపడటంతో వరంగల్ జిల్లాలోని పద్మశాలీలు బతుకుదెరువు కోసం భీమండి, సూరత్, షోలాపూర్, వలస పోయారు. అలా వలస పోయిన వాళ్లందరినీ స్వరాష్ట్రంలో తిరిగి వెనక్కి తెప్పించుకుంటామని ఉద్యమ కాలంలో కేసీఆర్ చెప్పారు. అందుకు అనుగుణంగానే తెలంగాణ వచ్చాక ఇదే వరంగల్ గడ్డపై 1500 ఎకరాల్లో భారతదేశంలోనే అతిపెద్ద కాకతీయ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధి, పట్టుదల, నిజాయితీ కారణంగా కేరళకు చెందిన కీటెక్స్ సంస్థ రూ.2400 కోట్లను పెట్టుబడిగా పెట్టింది. దాంతో పాటు యంగ్ వన్ అనే కొరియా సంస్థ, గణేష్ ఏకో అనే బొంబాయి సంస్థ కూడా పెట్టుబడులు పెట్టడంతో 2022- 23 నాటికి టెక్స్‌టైల్ పార్క్‌లో ఒక యూనిట్‌ను ప్రారంభించాం. శిక్షణ పొందుతున్న ఆడబిడ్డలకు కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగాలు వచ్చే బాధ్యత మేము తీసుకుంటాం. శ్రామికులుగా సూరత్‌కు వలస పోయిన కార్మికులను తిరిగి పారిశ్రామికులుగా తెలంగాణకు రప్పించేందుకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మడికొండలో 100 ఎకరాల్లో ఏర్పాటుచేసిన షెడ్లు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో నిరుపయోగంగా మారాయి' అని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## సిట్ దూకుడుతో మారుతున్న లెక్కలు..!
# జగన్ అనూహ్య నిర్ణయం..!



ఈ నేపథ్యంలో జగన్ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మద్యం స్కాంలో తనకు అత్యంత సన్నిహితుడైన ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు కావడం, తాజాగా భారతీ సిమెంట్స్ కార్యాలయాల్లో సిట్ దాడుల నేపథ్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు జగన్ వ్యూహరచన చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం బెంగళూరులో ఉన్న జగన్ తిరిగి వచ్చే వారం తాడేపల్లికి తిరిగి రానున్నారు. ఇప్పటికే బెంగళూరులో మద్యం స్కాంపై న్యాయనిపుణులతో జగన్ సంప్రదిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే క్రమంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మద్యం స్కాంలో తన అరెస్టుపై సిట్ లీకులు ఇస్తున్న వేళ వచ్చే మంగళవారం వైసీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ భేటీని జగన్ ఏర్పాటు చేశారు. ఇప్పటికే 33 మందితో పునర్ వ్యవస్థీకరించిన ఈ కీలక కమిటీ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించబోతోంది. మద్యం స్కాంలో సిట్ దూకుడుతో పాటు వైసీపీ నేతల్ని లక్ష్యంగా చేసుకుని సాగుతున్న దర్యాప్తు, భవిష్యత్తులో జగన్ వరకూ వస్తే ఏం చేయాలన్న దానిపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. పైకి ప్రజా సమస్యలు, పార్టీ కార్యాచరణపై చర్చ అని చెబుతున్నా అంతర్గతంగా మద్యం స్కాంపై సిట్ దూకుడుపైనే జగన్ ఫోకస్ పెట్టనున్నట్లు సమాచారం. వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి సమన్వయకర్తగా ఉన్న పొలిటికల్ అడ్వైజరీ కమిటీ భేటీలో పార్టీ నేతల్ని టార్గెట్ చేసుకుని సిట్ వ్యవహరిస్తున్న తీరు, దీనిపై అటు కోర్టుల్లో, ఇటు ప్రజల్లోకి వెళ్లి దీటుగా స్పందించాల్సిన విధానంపై చర్చిస్తారు. అలాగే జగన్ అరెస్టు అయితే ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించాలా వద్దా అనే దానిపై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఎలా చూసినా ఈ భేటీకి చాలా ప్రాధాన్యం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఏనుగుల దాడిలో రైతు మృతి పట్ల పవన్ కల్యాణ్ విచారం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జనావాసాల్లో ఏనుగుల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ అటవీశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఏనుగులు సంచరించే మార్గాలపై పర్యవేక్షణ ఉంచాలని స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడిలో మరో రైతు మరణించిన ఘటన తర్వాత, ఆయన ఈ సమస్యను తీవ్రంగా పరిగణించారు. చిత్తూరు జిల్లాలోని కొత్తూరు గ్రామంలో రామకృష్ణ రాజు అనే రైతు పొలంలోకి వెళ్లినప్పుడు ఏనుగుల దాడిలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే అటవీశాఖ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. గత మూడు నెలలుగా సుమారు 15 ఏనుగుల గుంపు ఈ ప్రాంతంలో సంచరిస్తూ వ్యవసాయ భూములను ధ్వంసం చేస్తోందని అధికారులు వెల్లడించారు. అటవీశాఖ ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఈ ఏనుగులు మానవ జీవితాలకు, పంటలకు ముప్పుగా మారాయని తెలిపారు. 2011 నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడుల్లో సుమారు 25 మంది మరణించినట్లు అటవీ అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అటవీశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఏనుగుల గుంపులు సంచరించే మార్గాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, ఆయా ప్రాంతాల్లోని రైతులకు ముందస్తు సమాచారం అందించాలని ఆదేశించారు. మరణించిన రైతు కుటుంబానికి అటవీశాఖ, జిల్లా యంత్రాంగం తరపున సానుభూతిని తెలియజేసి, నష్టపరిహారం అందించాలని సూచించారు. గతంలో, పవన్ కల్యాణ్ ఏనుగుల దాడులను నివారించడానికి ఏఐ ఆధారిత ట్రాకింగ్ మరియు అధునాతన హెచ్చరిక వ్యవస్థలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కర్ణాటకలో విజయవంతమైన ఏఐ ఆధారిత ఏనుగుల ట్రాకింగ్ కార్యక్రమాలను అధ్యయనం చేసి, ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయాలని సూచించారు. ఇప్పటికే కర్ణాటక నుంచి 4 కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయి. ఈ ఏనుగులకు శిక్షణనిచ్చి, సమస్యాత్మక ప్రాంతాల్లో మోహరింపజేయనున్నారు. అంతేకాకుండా, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఏనుగులు ఆకర్షించే అరటి, చెరకు వంటి పంటలకు బదులుగా తక్కువ ఆకర్షణీయమైన మినుములు, పప్పుధాన్యాలు వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సలహా ఇవ్వాలని ఆయన అన్నారు.

## చెడు నడత కలిగిన షీట్ హెూల్డర్స్ కు కౌన్సిలింగ్.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): జిల్లాలో నేరాల నివారణకు, చెడు నడత కలిగిన వ్యక్తుల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి, మరియు సమాజంలో శాంతి భద్రతలను మెరుగుపర్చడానికి నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.ఈ చర్యలలో భాగంగా, జిల్లా లో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసించే రౌడీలు, డీసీలు, కేడి, మరియు సస్పెక్ట్ షీట్ హెూల్డర్స్‌ను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కౌన్సిలింగ్‌లో వారికి సత్ప్రవర్తన మరియు చట్టపరమైన జీవన విధానాన్ని అవలంబించాలనే సందేశం అందజేశారు. భవిష్యత్తులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.ఇప్పటి వరకు నేర చరిత్ర గల వ్యక్తులు ఇకపై సమాజంలో మంచి పౌరులుగా మారాలని, న్యాయబద్ధమైన జీవన మార్గాన్ని అవలంబించాలని కోరారు. గతంలో చేసిన తప్పులను మరచి, భవిష్యత్తులో శాంతియుతంగా జీవించాలని సూచించారు. నిరంతరం పోలీసుల నిఘా కొనసాగించబడుతుందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని." హెచ్చరించారు.

## ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి రవి ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్



బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం జె.పంగలూరు మండలం, చందలూరు గ్రామంలో విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవి కుమార్ తో కలిసి ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ చేసి



అనంతరం దివ్యంగులకు త్రిచక్ర వాహనాల పంపిణి మరియు చందలూరు గ్రామం స్కూల్ లో డైనింగ్ హాల్ కి భూమి పూజ చేసి సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు లోకసభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ



బల్లికురవ, (శుభోదయం న్యూస్): కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ సరుకుల పంపిణీలో గత ప్రభుత్వంలో ఉన్నటువంటి ఇంటింటికి రేషన్ పంపిణీ కార్యక్రమంలో భారీ అవినీతి జరిగిందని, ఆ పద్ధతిని ఆపివేసి పాత పద్ధతిలోనే రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి సరుకులు తెచ్చుకునే విధంగా మార్చడమైనది. ఈ పద్ధతి వలన రేషన్ బండి ఎప్పుడు వస్తుందో అని ఎదురు చూడవలసిన పనిలేదని కాళీ ఉన్న సమయంలో తామే రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకుంటున్నామని ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులకు వికాంగులకు రేషన్ దుకాణం వద్దకు వెళ్లే పని లేకుండా రేషన్ డీలర్లే నేరుగా తమ ఇళ్లకు వచ్చి రేషన్ సరుకులు అందజేస్తున్నారని వృద్ధులు వికలాంగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు హసనాపురం చంటి 20,116 రూపాయలు విరాళం



తనకల్లు, మండల రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ సర్కిల్లో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ట కొరకు ఓబీసీ సత్యసాయి బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్షరాల 20116 /-విరాళం అందించారు. ఈ మొత్తాన్ని అంబేద్కర్ గారి విగ్రహం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా హసనపురం చంటి మాట్లాడుతూ డా. భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్, గారి సాధారణంగా బాబాసాహెబ్ అంబేద్కర్ అని పిలవబడే ఆయన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి న్యాయ మరియు న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు.అంబేద్కర్ గురించి మరిన్ని వివరాలను ఆయన చెప్పుకొచ్చారు. అంబేద్కర్1891 ఏప్రిల్ 14 న మధ్యప్రదేశ్‌లోని మౌలో జన్మించారు.దళిత కులానికి చెందినవారు, చిన్నతనం నుండి వివక్షను ఎదుర్కొన్నారుఉన్నత విద్యను అభ్యసించి, న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పొందారూ.అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం కృషి చేశారు. ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించి, భారతదేశానికి మొదటి న్యాయశాఖ మంత్రి అయ్యారు.అంబేద్కర్‌ని భారతదేశపు"రాజ్యాంగ పితామహుడు" అని కూడా పిలుస్తారు, ఎందుకంటే ఆయన భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్ర పోషించారూ. కార్యక్రమంలో నేసే జానకి రామ్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారూ . మంచి మనసుతో విరాళం ఇచ్చిన చంటిని అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు అభినందించారు.

## సిపిఐ జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయండి



తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) : భారత కమ్యూనిస్టు పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో ఈనెల 31వ ఆగస్టు1 తేదీలలో జరిగేరెండవ మహాసభలను జయప్రదం చేయాలంటూ సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ హాజరవుతారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించి వాటిని సాధించుకునేంతవరకు పోరాటాలు సాగించడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా యువత సిపిఐ పార్టీ సానుభూతిపరులు ఈ మహాసభల్లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సిపిఐ కన్వీనర్ రెడ్డప్ప మురళి ఈశ్వరప్ప మండల మహిళా నాయకురాలు సుగుణమ్మ సాలెమ్మ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యనగూడెం గ్రామానికి చెందిన మహిళ కువైట్ లో చిక్కుకున్న వైనం...

ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం గ్రామానికి చెందిన మహిళ కువైట్ లో చిక్కుకున్న వైనం...మర్రిపూడి సుమ (29) ఉపాధి నిమిత్తం భీమవరం ఏజెంట్ ద్వారా కువైట్ వెళ్లిన మహిళ...కువైట్ వెళ్ళాక ఇబ్బందులకు గురిచేస్తున్న ఇంటి యజమానులు...ఆరోగ్య పరిస్థితి బాగోలేదని భర్త మర్రిపూడి వెంకట రమణకు ఫోన్ చేసిన చెప్పిన భార్య...తన భార్య ఫోన్ లాక్కుని సుమను నిర్బంధించారని ఆరోపించిన భర్త....భార్య నుండి గత కొంతకాలంగా ఎటువంటి సమాచారం రాకపోవడంతోఏజెంట్ ను సంప్రదించగా 1.50 లక్షలు కడితేనే ఇంటికి వస్తుంది అని తెలిపిన ఏజెంట్..

## డాంగేనగర్ లో ఆకతాయిల అల్లర్లు



జంగారెడ్డిగూడెం -డివిజన్ ఇంచార్జి- జూలై 27 ( శుభోదయం న్యూస్):జంగారెడ్డిగూడెం డాంగే నగర్ 10 వ సచివాలయం దగ్గరలో ఆగతాయిల అల్లర్లకు అడ్డు అదుపు లేకుండా పోతుందని స్థానికులు



తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మద్యం సేవించి రోడ్డుపై వీరంగం చేస్తూ వాహనదారులు, మహిళల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నారని పలువురు వాపోతున్నారు. ఆదివారం మద్యం సేవించిన మత్తులో రోడ్డుకు అడ్డంగా నిలిచిన కొందరు యువకులు దుర్భాషలాడుతూ స్థానిక మహిళల రాకపోకలకు ఆటంకం కలిగించారు. దీనిపై స్థానికులు పోలీసులకు సమాచారం తెలిపినప్పటికీ స్పందించలేదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు. అలాగే ఈ ప్రాంతంలో బహిరంగ మద్యపానం జరుగకుండా అరికట్టాలని, స్థానిక మహిళలు అధికారులను వేడుకుంటున్నారు.

## ఆదాని స్మార్ట్ మీటర్లు వద్దు సాధారణ విద్యుత్ మీటర్లే ముద్దు సిపిఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



జంగారెడ్డిగూడెం- డివిజన్ ఇంచార్జ్ -జూలై 27 ( శుభోదయం న్యూస్):జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెం గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోలిమే బాల యేసు లు మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేయడం కోసం ఆదాని స్మార్ట్ మీటర్లు తీసుకువచ్చారని, ప్రజలందరూ వాటిని తిరస్కరించాలని వారు అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి జనసేన పార్టీలో ఈ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించారని ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారని గుర్తు చేస్తూ, అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థ, ప్రజల సంపద అయిన విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడం కోసం మొదటిగా ఈ స్మార్ట్ మీటర్లు తీసుకువచ్చి సాయంత్రం 6 నుండి రాత్రి 10 వరకు విద్యుత్ వాడకం ఎక్కువగా ఉంటుంది కనుక ఆ సమయానికి ఎక్కువ రేటు పెంచే విధంగా ఆ మీటర్లు తయారు చేశారని ,అదేవిధంగా ఇప్పటివరకు మనం కడుతున్న బిల్లు కొద్దిగా ఆలస్యమైన 15 రోజుల గడువులో కట్టుకునే వారమని ,కానీ ఈ స్మార్ట్ మీటర్ల వలన వెంటనే విద్యుత్ కట్ అయిపోతుందని,ఇది దుర్మార్గమైన చర్యని విమర్శించారు.ప్రజలకు సేవారంగం ద్వారా అందించవలసిన విద్యుత్తును వ్యాపార దృక్పథంతో ప్రజలపై చేస్తున్న దాడి అని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి దుర్మార్గపు చర్యలను చిన్నచిన్న పరిశ్రమ అధిపతులు వర్తక వ్యాపారస్తులు గృహ అవసరాలకు విద్యుత్ వినియోగించే వినియోగదారులు , ప్రజలందరూ వ్యతిరేకించాలని అన్నారు . అలాగే ట్రూ అప్ చార్జీల పేరున నేడు ప్రజలపై మరింత భారం వేసారని యూనిట్ కి రెండు మూడు రూపాయలు ఉంటే అదనంగా 3.50 పైసలు ట్రూ అప్ చార్జీలు పేరట అన్ని వర్గాల ప్రజలపై భారం వేసారని ఇంతటి భారం గతంలో ఏ ప్రభుత్వం కూడా వేయలేదని విమర్శించారు. ప్రతిపక్షంగా ఉన్నప్పుడు తెలుగుదేశం జనసేన పార్టీలు విద్యుత్ చార్జీలను వ్యతిరేకించాయని , అదేవిధంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగిస్తే బద్దలు కొట్టండని ఆనాటి ప్రతిపక్ష పార్టీ నాయకుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి తనయుడు, నేటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారని, కానీ నేడు అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విధానాలను అంతకంటే ఘోరంగా అమలు చేస్తూ స్మార్ట్ మీటర్లు బిగింపుకు సిద్ధపడుతున్నారని వారు విమర్శించారు ఇదే విధానం కొనసాగితే మరో బషీర్బాగ్ ఉద్యమం కూటమి ప్రభుత్వము ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా స్మార్ట్ మీటర్లు బిగింపు ఉపసంహరించుకోవాలని, చార్జీలు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సమస్యలపై మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలను చైతన్య పరుస్తూ ఉద్యమానికి సిద్ధం చేయాలని సంకల్పంతో సంతకాల సేకరణ చేస్తున్నామని, ఆగస్టు 5వ తేదీన మండలంలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ ల వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ జిల్లా రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయని, ఆ ధర్నా కార్యక్రమాలకు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు కుంచే నాగేంద్రబాబు,గూదే ఆశీర్వాదం, నెట్టా రామారావు ,సిహెచ్ గంగాధర్ రావు, గోలిమే బేబి, తదితరులు పాల్గొన్నారు

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న పూల శ్రీనివాసరెడ్డి



తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): బాలేపల్లి తాండాలో జరిగిన నూతన వివాహ వేడుకల్లో పూల శ్రీనివాసులు పాల్గొన్నారు. వివరాల్లోకి వెళ్తే నల్లచెరువు మండలం, జోగన్నపేట గ్రామం, ఎగువ బాలేపల్లి తాండాకు చెందిన రమేష్ నాయక్ కుమార్తె మైత్రి వివాహ కార్యక్రమం నందు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాస రెడ్డి ఆశీర్వదించారు. ఆయనతోపాటు వజ్రబాస్కర్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వస్త్రదుకాణ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పూల శ్రీనివాస రెడ్డి



తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): కదిరి టౌన్ లోని, కాలేజ్ రోడ్ నందు ఎన్జీవో కాలినికి చెందిన వరుణ్ కుమార్ రెడ్డి శ్రీ తరుణీ నూతన వస్త్ర దుకాణం సోమవారం ప్రారంభమైంది.ఈ ప్రారంభోత్సవంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంగోలు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం

### మానవతా సేవా సంస్థ చైర్మన్ గా మారెళ్ళ సుబ్బారావు మరియు కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ఒంగోలు, శుభోదయం న్యూస్:ఒంగోలు నగరంలో గత సంవత్సర కాలంగా సేవలు కొనసాగిస్తున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క సేవలను జిల్లా ప్రధాన కార్యదర్శి కె ఎల్లమందరెడ్డి కొనియాడారు. ఈరోజు ఒంగోలు వర్మ గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారంలి



కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ఒంగోలులో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిందని, గత కార్యవర్గ సభ్యులందరినీ ఆయన అభినందించారు. ఈ సంస్థ ద్వారా ఫ్రీజర్ బాక్స్ లను, శాంతి రథాన్ని అందించిన దాతలు అందరిని అభినందించారు మానవతా సేవా సంస్థ జిల్లా డైరెక్టర్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మానవతా సేవా సంస్థ నిస్సయి లైన పేదలకు అండగా ఉండాలని ప్రభుత్వం డెత్ పాలసీ తీసుకురావాలని తెలిపారు . ఈరోజు నూతన కమిటీ ఏర్పడి చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు, వైస్ చైర్మన్ గా మంగళగిరినరసింహారావు, అధ్యక్షులుగా పి. శరభలింగాచారి, ఉపాధ్యక్షులుగా పి.శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ గా పి.రామ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డి. చంద్రశేఖర్, కార్యదర్శిగా ఎం.వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఎం.భోజిరెడ్డి, డైరెక్టర్లుగా తమటం రామిరెడ్డి, కె.వెంకట్ రెడ్డి, %హ%. కనకదుర్గాదేవి, ఎస్. నాగలక్ష్మి, పి.రాజ సులోచన దేవి, తన్నీరుసురేష్, వడ్డేంపూడి సుజాత రావు, కోసూరి శ్రీదేవి, గుర్రం రంగనాథ్, కే. శ్రీనివాస్ రెడ్డి మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎల్ వివిఎన్ రమేష్, దన్నారపుమస్తాన్ రావు, ఎం సుధాకర్ రెడ్డి, కే అర్జున్ రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంవత్సరం సభ్యత్వం పెంచి సేవలు ఇంకా విస్తృతం చేస్తామని చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు, అధ్యక్షులు శరభ లింగాచారి, వైస్ చైర్మన్ %వీ%.నరసింహారావు లు తెలియజేశారు. సంస్థకు దాతలు సహాయ సహకారాలు అందించి సంస్థ యొక్క సేవలను ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఉపయోగించుకోవాలని ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కోరారు.

## ఎరువుల కొరత లేకుండా చూడండి : యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : ఖరీఫ్ సీజన్ ప్రారంభమై వరి నాట్లు పూర్తవుతున్నందున గన్నవరం నియోజకవర్గంలో ఎరువులు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. విజయవాడ రూరల్ మండలం, ఎనికేపాడు గ్రామంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం సాయంత్రం వ్యవసాయ శాఖ అధికారులు, నూతనంగా నియమితులైన పిఎసిఎస్ అధ్యక్షులు, కార్యదర్శులతో ఎరువుల డిమాండ్, సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పంటల సాగు వివరాలను ఎరువుల డిమాండ్, అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ వ్యవసాయ పనులు ఊపందుకున్నందున అన్ని రకాల రసాయనిక ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎరువుల వ్యాపారం చేస్తున్న పిఎసిఎస్ లలో డిమాండ్ మేరకు ఎరువులు సరఫరా జరగకపోతే తన దృష్టికి తీసుకురావాలని సంబంధిత ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు రసాయనిక ఎరువుల వాడకంపై రైతులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు ఏవో బి.రంగనాథబాబు,ఉంగుటూరు ఏవో రమేష్,గన్నవరం ఏవో కే.శివప్రసాద్,విజయవాడ రూరల్ ఏవో కే.రఘురామ్, గన్నవరం టెక్నికల్ ఏవో ఏ. శ్రీనివాస్, పిఎసిఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# బద్వేల్ పట్టణంలోకిక్ బాక్సింగ్ పోటీలు.



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):వైయస్సార్ కడప జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ మూడవ ఇంటర్ డిస్ట్రిక్ట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ నేషనల్ సెలెక్షన్స్ జేవీఎస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నెల్లూరు రోడ్డు బద్వేల్ సరస్వతి స్కూల్ ప్రాంగణంలో క్రీడాకారులకు పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమ ము లొజే వి ఎస్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ జె వెంకటసుబ్బయ్య, పెద్ది సుధాకర్, కె.ఆర్ గ్రూప్ తోట రాము, గుర్రాల హరికృష్ణ గనుమంతు రాజేష్, కొంకుల రవి, కొమ్మూరి సుబ్రహ్మణ్యం, శంకర్ జాదవ్,జె వెంకట్ తదితరులు పాల్గొన్నారు...

## కేశఖండన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సుధమ్మ యువ నాయకులు ఆదిత్య రెడ్డి....



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్): ఈరోజు బద్వేల్ పట్టణం ఐలమ్మ కాలనీ వాస్తవ్యులైన బద్వేలు ఎమ్మెల్యే సుధమ్మ గారి రథసారధి మాధవ గారి కుమార్తెలు తన్వి, వర్షిణి, మరియు కేశవ కుమారుడు దేవాన్స్ గార్ల కేశఖండన మహోత్సవానికి విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ గారు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి మరియు



నియోజకవర్గ యువ నాయకుడు దేవసాని ఆదిత్య రెడ్డిగారు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి గార్ల వారితోపాటు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు రమేష్ బాబు, మాజీ స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ కేశవరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చెన్న కృష్ణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు సునీల్, సుధాకర్ రెడ్డి,మండల వాలంటరీ అధ్యక్షుడు శివ, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి , చంద్ర పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రధ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): ఈరోజు కడప జిల్లా బద్వేల్ పట్టణంలో అనంతరాజుపురం పంచాయతీ లక్ష్మి పాలెం గ్రామం లో నూతన రథనిర్మాణం కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అక్కడి పండితులతో ఆశీర్వాదాలు అందుకని స్వామివారికి సంప్రదాయపద్ధంగా పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో డీసీసీ బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి నరసింహ నాయుడు పీరయ్య పాల్గొన్నారు.

## నిమ్మ తోటను పరిశీలించిన నాయకులు



నెల్లూరు, జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): నిన్న మొలకలు పూండ్ల రెవెన్యూ పరిధిలో 793 సర్వే నంబర్ భూమిలో గత పది సంవత్సరాల నుండి రెక్కల కష్టం చేసి 550 నిమ్మ చెట్లను అందులో సాగు చేసి ఫలితం చేతికి అందే సమయంలో జె.సి.బితో రెవెన్యూ వారు, పోలీస్ యంత్రాంగం కోర్టు ఆర్డర్ అంటూ పాశవికంగా నిమ్మ చెట్లను తొలగించిన యుద్ధ వాతావరణం ప్రజలను వచ్చిన అధికారులు సైతం నివ్వెర పోయినారు. హృదయం కదిలించే ఈ పాసవి కత గ్రామ రాజకీయ కక్ష సాధింపు అని చలించి పోయినారు. పై సంఘటనను పరిశీలించడానికి నేదురు మల్లి రాం కుమార్ రెడ్డి,మన్నవరపు రవికుమార్ బాధితుడిని పరామర్శించి అతని నిమ్మ తోటను పరిశీలించిన నాయకులు మీ తరపున న్యాయ పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.

## గ్రామాల్లో అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం
### డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి



జంగారెడ్డిగూడెం- డివిజన్ ఇంచార్జ్ - జూలై 27 (శుభోదయంన్యూస్): సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఈరోజు జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామంలో డోర్ టూ డోర్ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో గ్రామ నాయకులతో కలిసి పాల్గొన్న శేషు గ్రామస్థులతో ప్రభుత్వ పథకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.తల్లికి వందనం గ్యాస్ సబ్సిడీ, రైతులకు ధాన్యం బకాయిలు ఒక్క రోజులోనే ఖాతాలోకి జమ చేయడం, నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఎలా అందుతున్నాయో వారితో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు అందుతున్న పథకాలపై సంతృప్తి వ్యక్తం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.అలాగే వచ్చే ఆగస్టు నుంచి అందే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా శేషు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతుంది, అభివృద్ధి, సంక్షేమ పాలన కూటమి ద్వారానే సాధ్యం అవుతుంది అని ఏడాదిలోనే రాష్ట్రంలో ఎనలేని అభివృద్ధి జరిగింది అని లక్షల కోట్ల పెట్టుబడులు, అత్యధిక ఉద్యోగాలు వచ్చాయి అని చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం దేశం లోని అగ్రగామిగా ఎదుగుతుంది అని అన్నారు.ఈకార్యక్రమంలో మండల రైతు అధ్యక్షులు ఎలికే వర ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ రాగాని శ్రీనివాస్, పొల్నాటి సత్యనారాయణ, తడికల దావీదు, తాళ్లూరి వెంకటేశ్వరరావు, దంసెల్లి ఆంజనేయులు,పులపాకుల విజయ్, వీరమల్ల దేవిశ్రీప్రసాద్, పిప్పర లక్ష్మణరావు, పావని తదితరులు పాల్గొన్నారు.

## తూనికలు కొలతలు ఇన్స్పెక్టర్ జీవి ప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీలు



నూజివీడు ప్రతినిధి జూలై 27 (శుభోదయం న్యూస్):ఏలూరు జిల్లా తూనికలు. కొలతలు. ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది కలిసి పెదపాడు మండలం ఏపూరు గ్రామానికి సంబంధించిన నూజివీడు రోడ్ లో చికెన్. చేపలు. మరియు పచారి షాపులలో కాటాలను చెకింగ్ చేసి. పొరపాట్లు ఉన్న సో ఫైన్ వేసి సరి చేసినారు.

## జనసేనలోకి దేవులపల్లి మాజీ సర్పంచ్ జనసేన తీర్థం పుచ్చుకున్న 50 మంది



జంగారెడ్డిగూడెం- డివిజన్ ఇంచార్జ్ - జూలై 27(శుభోదయం న్యూస్): జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు 50 మంది ఆదివారం దేవులపల్లి మాజీ సర్పంచ్ దోరేపల్లి లక్ష్మీనారాయణ ఇంటిదగ్గర ఏర్పాటు చేసిన సభ వేదికలో చింతలపూడి జనసేన పార్టీ ఇంచార్జ్ మేక ఈశ్వరయ్య కరాటం రాంబాబు జడ్పిటిసి పోల్నాటి బాబ్జి సమక్షంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ పార్టీలో



చేరారు. కరాటం రాంబాబు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చూడాలని ఇన్చార్జ్ మేక ఈశ్వరయ్య సూచించారు ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులకు ఆకుల రాకేష్ జనసేన సీనియర్ నాయకులు కరాటం సాయి వలవల తాతాజీ తెలంగాణ జనసేన నాయకురాలు ఉమా ఉమామహేశ్వరి. ఉక్కుర్తి సీతారామయ్య మడక రవి విజ్జు వెంకటస్వామి నాయుడు జంగారెడ్డిగూడెం టౌన్ అధ్యక్షులు షేక్ పీర్లు తదితరులు పాల్గొన్నారు జనసేన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ దేవులపల్లి జనసేన నాయకుడు దోరేపల్లి మాజీ సర్పంచ్ కుమారుడు నరేష్ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా సౌకర్యాల కమిటీ సభ్యుడుగా యరపతనేని




పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రజా సౌకర్యాల కల్పనా కమిటీకి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సభ్యుడిగా నీ యమతుల యారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ కమిటీకి చైర్మన్గా వ్యవహరిస్తున్నారు ఈ మేరకు లెజిస్లేటర్ సెక్రెటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు పాలసీలలు రూపొందించడంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ఈ కమిటీ ముఖ్య పాత్ర పోషించనుంది.

## మిట్ట వడ్డిపల్లి గ్రామంలో అంకమ్మ తల్లి పొంగళ్ళు



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం మిట్ట వడ్డిపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ దేవత అంకమ్మ తల్లికి గ్రామం చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఏడు బావెలు నుండి పవిత్రమైన గంగాజలం రాగి బిందెలతో తెచ్చి,అంకమ్మ తల్లికి అభిషేకం చేసి,పొంగళ్ళు పెట్టి,గ్రామంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని,ఈసారి వర్షాలు బాగా కురవాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మిట్టవడ్డి పల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లిని గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పులకింటి రామారావు,పులకింటి పెద్ద మునయ్య,తిరుపతి పెంచలయ్య,తిరుపతి కోటేశ్వరరావు,తమ్మిశెట్టి రమేష్,తమ్మిశెట్టి శ్రీనివాసులు,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుంటూరులో 29న నాయీబ్రాహ్మణ రాష్ట్ర ప్రతినిధుల సభ
### ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు



బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) జులై 27: ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణ రాష్ట్ర ప్రతినిధుల సభ గుంటూరు స్థానిక యుటిఎఫ్ హాల్లో తొమ్మిదో తేదీ మంగళవారం నాడు ఉదయం 10 గంటలకు జరిగే సభకు ఆయా జిల్లాల ప్రతినిధులు విధిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు నేడు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉద్యమాల ఉపాధ్యాయులు ఉ సా ఐదవ వర్ధంతి కి నివాళుల కార్యక్రమంతో పాటు నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చ జరిపి భవిష్యత్తు కార్యక్రమాన్ని ం్ా పొ ం ది ం చ్ డ్ ం జరుగుతుందని ఈ సభకి టీటీడీ పాలక మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి వైద్యం శాంతారాం నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్యవర ప్రసాద్ అనేకమంది మేధావులు పాల్గొన నర్రు కావున ఆయా సంఘాల జిల్లాల ప్రతినిధులు బిసి బహుజన ప్రజాసంఘాల నాయకులు పాల్గొనవలసిందిగా నరసింహారావు కోరారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన......
### బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) జులై 27 : బాపట్ల పట్టణంలోని త్రవ్వకాల్లో వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారుఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూకలలు కనండి వాటిని సహకారం చేసుకోండి అంటూ భారత యువతను తట్టి లేపిన మహా పురుషుడుఅబ్దుల్ కలాం గారు అని అన్నారు శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశ ప్రతిష్టతను ఇనుమడింపజేసి భారత రక్షణ రంగ బలోపేతానికి కృషి చేసిన ఆధునిక క్షిపణి పితామహుడు అపర మేధావి నిగర్వి నిరాడంబరుడు మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ ఆ మహోన్నత మానవతావాది సేవలను స్మరించుకుందాం అని అన్నారుభారతజాతి గర్వించదగ్గ గొప్ప మేధావి అబ్దుల్ కలాం గారు మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగడించారు శాస్త్రవేత్తగా దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం తనదైన వ్యక్తిత్వం ప్రసంగాలతో లక్షలాది మందిలో స్ఫూర్తి నింపారు వారి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దాం ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ పటాన్ రాజేష్, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శుభోదయం
WWW.SUBHODAYAMDAILY.COM
సోమవారం - 28 - జూలై - 2025

## నూతన మండల ఎస్సై దివ్యని ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



గోరికొత్తపల్లి, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్): గోరి కొత్తపల్లి మండల కేంద్రంలోని నూతన పోలీస్ స్టేషన్ లో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై దివ్య ను ఆదివారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు హమీద్, టౌన్ అధ్యక్షుడు రఘుశాల తిరుపతి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా వారు ఎస్సై ని శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతలకు అందరూ సహకరించాలని, గోరి కొత్తపల్లి మండలాన్ని ఆదర్శంగా ఉండేలా ప్రతి ఒక్కరి సహకారం ఉండాలని ఎస్సై కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దండెబోయిన సంతోష్, గంగ్ర యువసేన నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నిమ్మల శంకర్, గంగ్ర యువసేన మండల అధ్యక్షుడు సుధనబోయిన సుమన్, మండల యూత్ ఉపాధ్యక్షుడు మహేష్, పేర్వాల వెంకటేష్, ఉడుత కుమార్, వనం శ్రీనివాస్,శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## భూపాల్ పల్లి జిల్లా కోర్టు ప్రభుత్వ జిపి పి సుధాకర్ ను సన్మానించిన బిజెపి నాయకులు



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రానికి చెందిన విద్యావేత్త బోట్ల సుధాకర్ జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా (జీ.పీ ) గా నియమితులైన సందర్భంగా వారి స్వగృహంలో సుధాకర్ గారిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన రేగొండ గ్రామ బిజెపి నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి చదివి ఈరోజు ఈ స్థాయికి చేరుకున్నారంటే చాలా సంతోషకరమైన విషయమని ఈనాటి యువతకు మార్గదర్శకులని దళిత జాతి గర్వపడే విధంగా ఉన్నతమైన స్థాయికి చేరుకున్నాడని ఇలాంటి బాధ్యతలు మరెన్నో చేయాలని పరకాల కోర్టులో అనేక క్రిమినల్ సివిల్ కేసులలో ప్రావీణ్యం పొంది ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ న్యాయవాదిగా పదవి బాధ్యతలు రావడం వలన గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వారు అన్నారు కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మెతుకు పెల్లి బుచ్చిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పెండ్యాల రాజు, మండల బిజెపి నాయకులు ముష్క నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎర్రబాటి శివకృష్ణ ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు కూరాకుల మల్లయ్య, బూత్ అధ్యక్షులు చల్లవిక్రమ్, బీజేవైఎం జిల్లా నాయకులు కౌడగాని రాకేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా బోనం సమర్పించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గన్నోజు శ్రీనివాసాచారి




తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ బొల్లికుంట గ్రామంలోని పోచమ్మ దేవాలయంలో దేవాలయ నిర్మాణ దాత గన్నోజు శ్రీనివాసాచారి కుటుంబ సమేతంగా బోనాన్ని సమర్పించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల పండుగను ఆదివారం ప్రారంభించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో గ్రామస్తుల ఆచారం ప్రకారం పోషమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. దేవాలయ నిర్మాణ దాత గన్నోజు శ్రీనివాసచారి కుటుంబ సమేతంగా గ్రామస్తులతో కలసి బోనం సమర్పించిన అనంతరం గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు బోనాలు సమర్పించుకుని వారి భక్తిని చాటుకుంటారు. గ్రామంలో సందడి ప్రారంభమైనది మహిళలు బోనాలు ఎత్తుకుని మేళా వాయిద్యాల మధ్య బయలుదేరగా శివసత్తులు




పూనకంతో బయల్దేరి దేవాలయంలో పూజలు నిర్వహించి వారి మొక్కులు నెరవేర్చుకున్నారుఈ సందర్భంగా శ్రీనివాసాచారి దంపతులు ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా ఆ తల్లి దీవెనలు అందించాలని అలాగే వర్షాలు బాగా పడి పంటలు సమృద్ధిగా పండి రైతాంగం సంతోషంగా ఉండాలని కోరుకోవడం జరిగింది.

# తెలంగాణ జాగృతి లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న....

తెలంగాణ జాగృతి విద్యార్థి నాయకులు తోట హరీష్ గౌడ్






గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): తెలంగాణ జాగృతి సంస్థ తెలంగాణలో చురుకైన నాయకత్వాన్ని తీర్చిదిద్దుతుందని,తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలను కుంటున్నామని జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.బనకచర్ల పై తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుంది. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో లీడర్"పేరిట నిర్వహించిన రాజకీయ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని, ఎప్పుడు కూడా కొత్తగా, నవీనంగా ఉంటేనే సంస్థలు బ్రతుకుతాయని వివరించారు. లీడర్ అంటే కేవలం సర్పంచ్, ఎమ్మెల్యే, ఎంపీ, సీఎం మాత్రమే కాదని, ఈ సమాజంలో తొలి లీడర్ ఇంట్లో ఇళ్లాలని తెలిపారు."లీడర్ అంటే ఎవరో ఆకాశం నుంచి ఊడిపడరు. తల్లి గర్భంలో నుంచి ఎవరూ కూడా నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందుకెళ్లే వాడే నాయకుడు అవుతాడు తప్పా మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాడు." అని వ్యాఖ్యానించారు. తోటివారి గోప్యతను, మర్యాదను కాపాడకుండా ఏది పడితే అది మాట్లాడడం ట్రెండ్ గా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు యూట్యూబర్ల అండ కూడా బాగా ఉందని, ఎవరెక్కువ తిడితే వారికి అన్ని వ్యూస్ ఎక్కువ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జాగృతి నాయకులు తిట్టకుండా పదునైన విమర్శ చేయడం నేర్చుకోండని సూచించారు. తిట్లకు దిగజారామంటే విషయం లేదని అర్థమని, పకోడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యే, ఎంపీగా లేరు.. కానీ ఇవాళటికీ అందరం గాంధీని గుర్తు చేసుకుంటామని చెప్పారు. "తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరికి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది. శత్రువు ఒక చెంపపై కొడితే మరో చెంపు చూపించమని గాంధీ అంటారు. కానీ మనం శత్రువు దెబ్బ కొట్టకుండా చూసుకోవాలి. మన ఆలోచనే ఆయుధం కావాలి." అని వ్యాఖ్యానించారు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11వ స్థానంలో ఉందని ఒక సర్వేలో తేలిందని ప్రస్తావించారు.సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతి కూడా మనుగడ సాధించలేదని, సాంస్కృతిక నేపథ్యం లేని జాతి పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిదని వివరించారు. తెలంగాణ జాతికి అద్భుతమైన సాంస్కృతిక నేపథ్యం ఉందని తెలిపిన ఎమ్మెల్సీ కవిత.. దాన్ని పరిరక్షించడమే మన ఆలోచనగా తెలంగాణ జాగృతి పని చేస్తూ వచ్చిందని స్పష్టం చేశారు. గత 19 ఏళ్లలో మన భాష, యాస, కట్టు, బొట్టు, బతుకమ్మ, బోనం వంటి వాటి గురించి కొట్లాడిందని, తెలంగాణ ఉద్యమకాలం లో యాసను అవహేళన చేసిన ఒక వ్యక్తికి నంది అవార్డును ఇవ్వాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి అని, తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న ఆంధ్రా సినిమాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చిన ఏకైక సంస్థ తెలంగాణ జాగృతి అని వివరించారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా సరై, ఎంత పెద్ద మాధ్యమమైనా ఎదురొడ్డి నిలిచిన సంస్థ తెలంగాణ జాగృతి అని తేల్చిచెప్పారు. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం కొట్లాడాము. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పనిచేశామని, యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తెలంగాణకు నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరుకోబోదని, తెలంగాణ కు నష్టం చేసే బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ జాగృతి ఆపి తీరుతుందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు.

# పి.జె.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు కర్క నాగరాజ్ కు "బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025" అవార్డుతో సత్కారం




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జులై 27 : హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని దస్‌పల్లా హోటల్‌లో జరిగిన ఒక గొప్ప కార్యక్రమంలో, పి.జె.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మరియు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఎ.ఐ. వై.యస్.) గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు శ్రీ కర్కనాగరాజ్‌ను ప్రతిష్టాత్మకమైన "బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025" అవార్డుతో సత్కరించారు. తెలంగాణ నుండి గర్వించదగ్గ ప్రతినిధిగా ఆయన ఉన్నారు.కూకట్పల్లి నియోజకవర్గం, మూసాపేట్ ప్రాంతానికి చెందిన కర్కనాగరాజుకు సామాజిక సేవా రంగంలో ఆదర్శప్రాయమైన కృషికి అనెలిప్ గ్రూప్ ఈ విశిష్ట గుర్తింపును ప్రదానం చేసింది.




ప్రముఖ ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు మరియు మీడియా సిబ్బంది సమక్షంలో అనెలిప్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జాకీర్ హుస్సేన్, శ్రీ సిద్దన్న కోలా శివకుమార్ స్వామి మహారాజ్ మరియు ప్రఖ్యాత విద్యావేత్త శ్రీ మల్లా రామునాయుడు చేతుల మీదుగా కర్క నాగరాజు ఈ అవార్డును అందుకున్నారు.భారతదేశం అంతటా వివిధ నగరాల నుండి వివిధ రంగాలలో గణనీయమైన ప్రభావాన్ని చూపిన 60 మంది అత్యుత్తమ వ్యక్తులలో కర్కనాగరాజ్ ఎంపికయ్యారు. ఈ గౌరవం సామాజిక సంక్షేమం పట్ల, అణగారిన వర్గాల అభ్యున్నతి పట్ల, అట్టడుగు వర్గాల అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆయన అవిశ్రాంత నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. కర్కనాగరాజ్ మాట్లాడుతూ ఈ గుర్తింపుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు మరియు సమానమైన మరియు సమ్మిళిత సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తూనే ఉండాలనే తన నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ అవార్డు కేవలం వ్యక్తిగత విజయం కాదు, నాతో పాటు ఈ ప్రయాణంలో నడిచిన చాలా మంది వ్యక్తుల ప్రతిబింబం - నాసహోద్యోగులు, మార్గదర్శకులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు. ప్రతి ఒక్కరూ నా అభివృద్ధికి తమదైన రీతిలో దోహదపడ్డారు మరియు నేను నేర్చుకోవడానికి మరియు సేవ చేయడానికి లభించిన ప్రతి అవకాశానికి నేను కృతజ్ఞుడను.కష్టపడటం, నిజాయితీ మరియు ఒకరి విలువలకు కట్టుబడి ఉండటం విజయాన్ని నిజంగా నిర్వచించేవని నేను ఎల్లప్పుడూ నమ్ముతాను. ఈ క్షణం పట్టుదల ఎప్పుడూ గుర్తించబడదని నాకు గుర్తు చేస్తుంది మరియు ఇది నన్ను మంచి కోసం ప్రయత్నిస్తూనే ఉండటానికి ప్రేరేపిస్తుంది.ఈ గౌరవానికి మరోసారి మీ అందరికీ ధన్యవాదాలు. నేను దీనిని చాలా గౌరవంగా మరియు కృతజ్ఞతతో నిండిన హృదయంతో అంగీకరిస్తున్నాను.

## దండు మారెమ్మ ఎంతో మహిమగల అమ్మవారు

### హాజరైన ఎంపీ, ఎమ్మెల్యే, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, బోర్డు నామినేటెడ్ మెంబర్

### వైభవంగా బోనాల వేడుకలు: ముప్పిడి గోపాల్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్ ) జూలై 27: శ్రావణ మాసం బోనాల జాతరలో భాగంగా ఆదివారం బాలంరాయిలోని శ్రీ దేవి దండు మారమ్మా ఆలయాలలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ దండు మారమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఎంపీ ఈటెల రాజేందర్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద మల్లికార్జున్, లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ ముప్పిడి గోపాల్, ఈవో రవికాంత్ లు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పిడి గోపాల్ నివాసంలో దండు మారెమ్మ అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై, ముప్పిడి గోపాల్ కుమార్తె రేవతికి, ఎమ్మెల్యే శ్రీ గణేష్ మన చేతుల మీదుగా రేవతికి బంగారు బోనం ఎత్తి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్, ముప్పిడి గోపాల్ లు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. దండు మారమ్మ అమ్మవారు కంటోన్మెంట్ ప్రజలను చల్లంగా చూడాలని ప్రత్యేక పూజలు చేశారు. సంస్కృతి సంప్రదాయాలకు తగ్గట్టుగా పోతురాజుల విన్యాసం.కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద మల్లికార్జున్సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనంగా పోతురాజుల విన్యాసాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయని, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద మల్లికార్జున్ అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. పోతురాజులతో కలిసి భానుక నర్మద మల్లికార్జున్ దంపతులతో, బిజెపి మహంకాళి జిల్లా స్పోక్స్ పర్సన్ బి.ఎన్ శ్రీనివాస్ పోతురాజులతో కలిసి స్టెప్పులను అదరగొట్టారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి రాజేష్ యాదవ్, సికింద్రాబాద్ గణేష్ ఆలయ ధర్మకర్త నరేష్, దళిత రత్న అవార్డు గ్రహీత, దండు మారెమ్మ ఆలయ సేవకులు దర్గా రవికుమార్, ముప్పిడి గోపాల్ కుటుంబ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ మొక్కలు పీకారని ఫిర్యాదు



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రంలో భూమిలో ఉన్న అయిల్ పామ్ మొక్కలు పికేసారని రైతూ ఫిర్యాదు చేసిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. రైతు భాస్కర్ల రాజు ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రేగొండ శివారులోని తనకు మూడు ఎకరాల ఆయిల్ పామ్ ఉంది. కాగా శనివారం అన్నారపు మల్లారెడ్డి, పోలాడి దేవేందర్ రెడ్డి, లావణ్య అనే వ్యక్తులు నేను లేని సమయంలో 35మొక్కలు పికేయడం జరిగింది. కావున నా మొక్కలు పీకేసి నష్టం చేసిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. రైతు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి నిందితుల పై చర్యలు తీసుకుంటామని ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

# గంజాయి పట్టుకున్న పెద్దపల్లి పోలీసులు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై- 27: జల్సాలకు అలవాటు పడి గంజాయి అమ్మడం వ్యాపారం మలుచుకొని అమాయక యువతను గంజా మత్తుకు బానిసలను చేస్తున్న నిందుతుడు అయిన అంగడి సాంబయ్య అరెస్ట్

**నిందుతుని వివరాలు:**

**అంగడి సాంబయ్య, తండ్రి పేరు నరసయ్య 32 సంవత్సరాలు, కులం: ఎస్ టీ ఎరుకల, ధర్మారావు పేట, ములుగు జిల్లా. ప్రస్తుతం బసవరాజు పల్లె, ఘన్ పూర్ మండలం, భూపాలపల్లి జిల్లా**

**రికవరీ:**

**రూ .21,000,00/- 2 (41.88 కేజీ ) సెల్ ఫోన్ రెడీమి కంపనీ3. ?? బి ఆర్ .నెం .టీ ఎస్ 24 టీ 4820**

**నేరం చేసిన విధానం:**

కొన్ని రోజులు గా భూపాలపల్లి కి చెందిన నిందుతుడు బిల్డింగ్ సీలింగ్ పనులు చేస్తూ జీవిస్తుంటాడు . ఈ డబ్బులు తన అవసరాలకు, జల్సాలకు సరిపోక సులువుగా డబ్బుల సంపదిచాలనే ఉద్దేశంతో, గత కొన్నిరోజులుగా ఒరిస్సా కు చెందిన రమేష్ అను వ్యక్తి సహాయం తో ఛత్తీస్ ఘడ్, రాష్ట్రం, సుకుమా జిల్లా నుండి తక్కువ ధరకు గంజాయిని కొని ఆటో ఇంజన్ కింద భాగం లో ప్యారీ చేసుకొని మంచిర్యాల లో అవసరమైన వారికి ఎక్కువ ధరలకు అమ్మడం అలవాటుగ చేసుకొన్నాడు. ఈ క్రమంలో ఆదే విధంగా ఈ రోజు తేది: 27-07-2025 రోజున నిందుతుడు ఆటోలో గంజాయి ప్యాకెట్ లను ప్యాక్ చేసుకొని పోలీస్ నిఘా తప్పించుకుంటూ మంచిర్యాల కు వెళ్తుండగా, పెద్దపల్లి శివారులో ప్లై ఓవర్ దగ్గర పోలీస్ ల తనిఖీలో పట్టుకోగా 41.88 కేజీ గంజాయిని రూ. 21,000,00/-(21 లక్షల) గంజాయినీ ఆటోతో సహా పట్టుకోవడం జరిగింది. ఇట్టి నేరం లో పెద్దపల్లి సి .ఐ ,కె .ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్ ఐ , జే .లక్ష్మణ్ రావు, ఎస్ ఐ.నరేష్, ఎస్ ఐ కోటేశ్వర్ మరియు సిబ్బంది హెచ్ సి లు అనంతరెడ్డి, స్వామి కానిస్టేబుల్. కె .ప్రభాకర్, కె . సతీష్, ఎన్ . రాజు. ఎం . అనిల్ కుమార్ లను. పెద్దపల్లి డీసీపీ , పి . కరుణాకర్ అభినందినచినారు.

# ఐక్యంగా ఉంటే అన్ని రంగాలలో గెలుపు సాధిస్తారు
## పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూలై -27: పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పురస్కార కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 550 మార్కులు పొందిన 35 మంది విద్యార్థులను కమిటీ సభ్యులతో కలిసి సత్కారించి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.తదుపరి ఎమ్మెల్యే విజయరమణ రావుని పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలు ఐక్యంగా ఉండి తమ కుల బాంధవుల విద్యార్థులను ప్రోత్సహించాలని లక్ష్యంతో అండగా నిలిచి వారిని ఘనంగా సన్మానిస్తూ నగదు పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. జిల్లాలో ఉన్న పద్మశాలిలందరూ ఐక్యంగా ఉండేవిధంగా తోడ్పడుతానని రానున్న రోజుల్లో రెండు సంఘాలను ఏకం చేసి ఏకతాటిపైకి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేలా సహకరించాలని జిల్లా కమిటీ కోరగా కుల బలంతో పాటు ప్రజాసేవ చేసే తత్వం ఉండాలని ఇతర కులాలను కలుపుకు పోతూ ఐక్యంగా ఉంటే విజయం తద్య మవుతుందని ప్రతి ఒక్క వ్యక్తి సేవ చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. అనంతరం జిల్లా పద్మశాలి సంఘానికి స్థలం కేటాయించాలని కమిటీ సభ్యులు కోరగా త్వరలో జిల్లా సంఘంకు స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య, హుడా కమిటీ కన్వీనర్ వలస నీలయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వాసాల రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, గుండేటి రాజేష్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కార్యదర్శి బూర్ల లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కోమటిపల్లి సదానందం, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెగడ చందు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్, మండల అధ్యక్షులు, సబ్బని రాయమల్లు లతోపాటు జిల్లాలోని అన్ని మండల అధ్యక్షలు, ప్రధాన కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు కుల బాంధవులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫిర్దౌస్ మస్జీద్ షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై- 27: పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఫిర్దౌస్ మస్జీద్ లోని షాపింగ్ కాంప్లెక్స్ ను ముస్లిం మైనారిటీ సభ్యులు మరియు అధికారులతో కలసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.తదుపరి ఎమ్మెల్యే విజయరమణా రావు ని ఘనంగా సత్కారించిన ముస్లిం మైనారిటీ నాయకులు, సభ్యులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూపెద్దపల్లి జిల్లా కేంద్రంలో



మత తారతమ్యాలు లేకుండా హిందూ ముస్లింలు కలిసి మెలిసి ఉంటారని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో మైనారిటీ వాడల్లో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని గుర్తు చేశారు. పెద్దపల్లి పట్టణంలో ఎన్నో ఏండ్లుగా ముస్లిం ప్రజలు పడుతున్న కబ్రిస్తాన్ (స్మశాన వాటిక) ఇక్కట్లకు తాను శాసనసభ్యుడుగా ఎన్నికైన తర్వాత ప్రభుత్వం ద్వారా 2 ఎకరాల భూమిని కబ్రిస్తాన్ కోసం మంజూరు చేశామని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ముస్లిం పేద ప్రజల కల్యాణం కోసం షాది ఖానా కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు అలాగే పెద్దపల్లి పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అన్నారు మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రంగా రెడ్డి, బొంకురి శంకర్.మస్రత్.మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు. జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షులు ఎంఏ మొయిద్ మరియు ముస్లిం మత పెద్దలు, మైనారిటీలు. తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలకు మెరుగైన వైద్యం కోసం చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం
## హాజరైన తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఎంపీ ఈటెల, బోర్డు నామినేటెడ్ మెంబర్




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) జూలై 27: సమాజాన్ని అభివృద్ధి చేయడం సమాజంలోని ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. అందులో భాగంగా వివిధ వర్గాల సంఘాలు, స్వచ్ఛంధ సేవా సంస్థలు ఎవరి శక్తి మేరకు వారు సేవా కార్యక్రమాలను కొనసాగించాలన్నారు. హర్యాణా నాగరిక్ సంఘ్ (హెచ్.ఎన్.ఎస్ ) వారి సభ్యులతో పాటు పేదలకు కనీస చార్జీలతో వైద్య సేవలందించడం అభినందనీయమన్నారు. సికింద్రాబాద్, కంటోన్మెంట్, సిక్ విల్లెజ్ లో హర్యాణా నాగరిక్ సంఘ్ (హెచ్ ఎన్.ఎస్) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'హెచ్.ఎన్.ఎస చికిత్సాలయ్'ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఎంపీ ఈటెల, బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద మల్లికార్జున్ లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ చైర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ అధ్యక్షతన జరిగిన సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, హెచ్.ఎన్.ఎస్ అధ్యక్షులు పదమ్ జైన్, సలహాదారులు




రామ్ గోయల్, హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ అధ్యక్షులు పురుషోత్తం అగర్వాల్, సికింద్రాబాద్ కంటోన్ బోర్డ్ సభ్యురాలు బి.నర్మద మల్లిఖార్జున్ తదితరులు ప్రసంగించారు. సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తూ సమాజం లేకుండా మనుషుల మనుగడ అసాధ్యమని, సమాజం శక్తివంతంగా ఉంటేనే ప్రజలు శక్తివంతంగా ఉంటారన్నారు. దేశ ప్రగతికి వైద్య సేవలు పునాది లాంటివని, కులం, మతం, ప్రాంతం, భాష అనే బేధాలు లేకుండా వైద్య సేవలు ప్రజలందరికీ అందాలన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రజలందరికీ హక్కులు, విధులు ఉంటాయని, కానీ సమాజంలోని కొంత మంది తాము నిర్వర్తించే విధులను విస్మరిస్తూ హక్కులను మాత్రమే అడుగుతున్నారన్నారు. ప్రజలు సమాజంలో తమ విధులు, బాధ్యతలను నిర్వర్తించకుండా హక్కులను అనుభవించలేరని గవర్నర్ స్పష్టం చేశారు. సమాజంలో అత్యవసరమైన వైద్య సేవలను అందించడంలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ లాంటి స్వచ్ఛంధ సేవా సంస్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని, అందు కోసం రాజ్ భవన్ ద్వారాలు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని గవర్నర్ చెప్పారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ చైర్మన్ అంజనీకుమార్ అగర్వాల్




మాట్లాడుతూ చికిత్సాలయ్ హెచ్.ఎన్.ఎస్ సోసైటీ సభ్యులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల వారికి కనీస చార్జీలతో వైద్య సేవలు, వైద్య పరీక్షలను అందించచనున్నట్లు ప్రకటించారు. త్వరలోనే ఎం.ఆర్.ఐ తదితర ఆధునాతన వైద్య పరీక్షలను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ప్రభుత్వం జారీచేసిన తెల్ల రేషన్ కార్డుదారులకు తమ చికిత్సాలయ్ ఉచితంగా వైద్య సేవలను అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. హెచ్.ఎన్.ఎస చికిత్సాలయ్ అధ్యక్షులు పురుషోత్తం అగర్వాల్ మాట్లాడుతూ భవిష్యత్లో చికిత్సాలయ్ లో మరిన్ని వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. హెచ్.ఎన్.ఎస్ ఆసుపత్రిలో నిర్వహించే వైద్య పరీక్షలను కార్పొరేట్ ఆసుపత్రులు కూడా గుర్తించి ధృవీకరించే విధంగా, వివిధ రకాల ఉద్యోగులకు ఉండే బీమా కార్డుదారులకు కూడా అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఒప్పందాలను కుదుర్చుకోనున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ ప్రధాన కార్యదర్శి దీపక్ బింద్రాజ్ ఉపాధ్యక్షులు సుశీల్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి సందీప్ మిట్టల్, కోశాధికారి నారాయణ్ చౌదరి, హర్యాణా సేవా సంఘం అధ్యక్షులు రాజేందర్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్మాణానికి విరాళాలు అందజేసిన దాతలు, ట్రస్టీలను గవర్నర్ ఘనంగా సత్కరించారు.

# చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలి : మారెళ్ళ సుబ్బారావు




ఒంగోలు, శుభోదయం న్యూస్:ఆర్ ఎస్ ఆర్ స్పోర్ట్స్ అసోసియేషన్ మరియు జెసిఐ ఒంగోలు ఆధ్వర్యంలో ఒంగోలు డిఆర్ఎం ఎం మున్సిపల్ హై స్కూల్ నందు స్వతంత్ర దినోత్సవ క్రీడా సంబరాలు స్కూల్ లెవెల్ క్రికెట్ మరియు ఫుట్బాల్ టోర్నమెంట్స్



పోటీలను గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు చిక్కాల కిరణ్ కుమార్ తెలిపారు. క్రికెట్ పోటీలలో ఫైనల్స్ లో డి ఆర్ ఎం ఎం హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానములో నిలిచారు ద్వితీయ స్థానంలో చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలో నారాయణ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు నాలుగో స్థానంలో గుంటూరు ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా బాగా రాణించాలని తెలిపారు గత మూడు రోజులుగా జరిగిన క్రికెట్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. . ఈ కార్యక్రమంలో జె సి ఐ ప్రెసిడెంట్ మేడిశెట్టి సుబ్బారావు బిసి సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షులు సినీ నటులు దన్నారపు మస్తాన్రావు రావు. రమణయ్య మాస్టర్ తదితరులు పాల్గొని విద్యార్థులు అభినందించారు.

# వాసవి అక్షర పుట్టినరోజు మానసిక దివ్యాంగులకు చాపలు దుప్పట్లు అన్నదానం



ఒంగోలు, శుభోదయం న్యూస్: పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలుగా చేసుకోవడం మంచి సంప్రదాయ మన్న మానవత సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు..... పుట్టినరోజులను ఆర్భాటంగా చేసుకునే ఆనవాయితీ నుండి సేవా కార్యక్రమాలు వైపు దృష్టి సాగించడం అభినందనీయం అని మారెళ్ళ సుబ్బారావు అన్నా రు. లక్ష్మీ వాసవి అక్షర జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు రామకృష్ణ నిరుషా దంపతుల ఆధ్వర్యంలో ఒంగోలు కర్నూల్ రోడ్ లోని ఉమా మనోవికాస కేంద్రం దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల నందు దివ్యాంగులకు చాపలు దుప్పట్లు పంపిణీ తో పాటు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు . ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల ద్వారా తమ పుట్టినరోజులను జరుపుకుంటే ఇంకొకరికి మేలు చేసినవారు అవుతామని పేర్కొన్నారు. ఈ సేవ కార్యక్రమంలో దేసు వెంకట సుబ్బారావు భాగ్యలక్ష్మి అనిల్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాబు పాలనలో మోసం గ్యారెంటీ.. పేదలు నివసించే ప్రాంతాలను అభిరుద్ది చేసిన ఘనత వైసీపీది.

## మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్.

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు ష్యూరిటీ లేకపోగా మోసం మాత్రం గ్యారెంటీ అని మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సైఫుల్లా బేగ్ విమర్శించారు.నగరంలోని సాయి నగర్ లో నిర్వహించిన 'బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో సైఫుల్లా బేగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలను వివరించారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని చంద్రబాబు ఎన్నికల ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పారన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదన్న నిజాన్ని ప్రజలు గుర్తించాలన్నారు..హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలిన కూటమి ప్రభుత్వం పాలనను నిలదీయటానికి వైసిపి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు ఆలమూరు శ్రీనివాస రెడ్డి , గౌస్ బేగ్ , మారుతీ నాయుడు , జయరాం నాయక్ , రవితేజ , పెన్నుఓబులేసు , స్థానిక నాయకులు హుస్సేన్ పీరా , షైక్ జావీద్ , రాజు , ఖాదర్ బాషా , నారాయణ రెడ్డి , అకీబ్ , మహబూబ్ బాషా , షాల్మియా , సాదిక్ , జాకిర్ , సయ్యద్ జావీద్ , మనోజ్ , పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు పనులు ప్రైవేట్ వర్క్ కాంటాక్ట్ కి అప్పగించే పని మానుకోవాలి

## సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం డిమాండ్

: తిరుపతి జిల్లా, గూడూరు..మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పనులు ప్రైవేట్ వర్క్ కాంటాక్ట్ కి అప్ప గించే పని మానుకోవాలని సి. ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు మున్సిపల్ ఫెడరేషన్ గౌరవా ధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు. ఆదివారం తిరుపతి జిల్లా గూడూరు లోని సి.ఐ.టి.యు కార్యాలయంలో ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి. యు అనుబంధం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశ%శీ% జిల్లా కార్యదర్శి ధారా కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశంలో ముఖ్యఅతిథిగా సి.ఐ. టి.యు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం మాట్లాడు తూ 17 రోజులు సమ్మె సంద ర్భంగా ఒప్పుకున్న అంశాలకు జీ.వో.లు ఇప్పటివరకు జారీ చేయలేదని, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ సొంత మున్సిపాలిటీ అయిన నెల్లూరులో మున్సిపల్ కార్మి కుల పనులు ప్రైవేట్ వర్క్ కాంటాక్ట్ కి పని ప్రవేశ పెట్టడం అత్యంత దారుణమని వెంటనే విరమింప జేయాలని, ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డీ పల్లి చెంగయ్య మాట్లాడుతూ గత 17 రోజులు సమ్మె సంద ర్భంగా ఇంజనీరింగ్ వర్కర్స్ కు జీతాలు పెంపుకు కమిటీ వేశా రని, కాలయాపనతో తప్ప పరిష్కారానికి నోచుకోలేదని, మున్సిపల్ శాఖ మంత్రి, రాష్ట్ర నాయకులు, జులై మూడో తేదీ న మున్సిపల్ ఇంజనీరింగ్ వ ర్కర్స్ జీతాలు విషయం కోరగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు ఏడాది పాటు జీతాలు పెంచడానికి వీలు పడదని తెలియజేశారని, సమ్మెకు పూనుకున్న తర్వాత ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచడం జరిగిందని, ప్రభుత్వ అనుకూల సంఘాలు, అవకా శవాద సంఘాలు, విచ్ఛిన్నం చేయడానికి పూనుకున్నారని, సి.ఐ.టి.యు కార్మికులు ఒంట రిగానే పోరాటం చేసి విజయా న్ని సాధించుకోవడం జరిగింద ని ఆయన తెలియజేశారు. అ నంతరం నూతన కమిటీని ఎ న్నుకోవడం జరిగింది. గూడూ రు మున్సిపల్ సంగం గౌరవా ధ్యక్షులుగా జోగి. శివకుమార్, అధ్యక్షులుగా భూలోకం.రమే ష్, ఉపాధ్యక్షులుగా డి.మణె మ్మ,ఎం. వెంకటరమణ,జి. మణి ఆర్. ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా భూలోక మురళి, సహాయ కార్యదర్శి జి.మేరీ.ఏ. శాంతి వర్ధన్,కే.నారాయణమ్మ, కోశాధికారి సి.హెచ్.రాజేష్, 10 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి. రమణయ్య, ఉపాధ్యక్షులు అడపాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన నిలిచేది ఎర్ర జెండా మాత్రమే

):తిరుపతి జిల్లా, గూడూ రు..పేదల పక్షాన నిలిచేది ఎర్ర జెండా అని , దోపిడీ వ్యవస్థ ఉన్నంత కాలం కమ్యూనిస్ట్ అవసరమని సీపీఐ రా ష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరి నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లా యీస్ భవనంలో సీపీఐ గూడూరు నియోజకవర్గం 2వ మహాసభ జరి గింది. ఈ సభకి సి.వి ఆర్ కుమార్, గుండాల రమేష్ లుఅధ్యక్షత వహిం చారు. ఈమహాసభలో ముఖ్య అతి థులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి , సీపీఐ జి ల్లా కార్యదర్శి మురళి లు పాల్గొన్నా రు. ముందుగా గూడూరు సీపీఐ నియోజ కవర్గ సమితి ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయం నుండి టవర్ క్లాక్ మీదుగా రిటైర్డ్ ఎంప్లాయీస్ భవనం వరకు ర్యాలీ నిర్వహించా రు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యునతే ధ్యేయం సీపీఐ లక్ష్యం అన్నారు.వంద ఏళ్లుగా సీపీఐ పార్టీ ఎన్నో పోరాటాలు చేసి కార్మికులు , కర్షకులు ,

# లంకె బిందెలు కాదు.. ప్రభుత్వాన్ని నడిపేందుకు దమ్ము ఉండాలి..



సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సెటైర్లు కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మాట్లాడుతూ.. రూ.70 వేల కోట్లు రైతుబంధు వేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు.తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందని కేటీఆర్ అన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి దున్నపోతును తెచ్చుకున్నారని అన్నారు. కరోనా సంక్షోభంలోనూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కేసీఆర్ ఆపలేదని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఎరువుల కోసం యుద్ధం చేయాల్సి వస్తోందని తెలిపారు. .కాంగ్రెస్ పాలనలో యూరియా బస్తాల కోసం రైతులు క్యూలైన్‌లో నిలబడుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఒక ఆధార్ కార్డుపై ఒక యూరియా బస్తా మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. భర్త, కొడుకు ఆధార్ పేరు మీద రెండు యూరియా బస్తాలు ఎక్కువ తీసుకుందని ఓ మహిళ మీద నాన్ బెయిలబుల్ కేసు పెట్టారని గుర్తుచేశారు. సంగెం మండలం నల్లబెల్లి ఊరిలో ఓ మహిళ తన ఆధార్ కార్డు, తన భర్త కొడుకుల ఆధార్ కార్డులు చూపించి 3 యూరియా బస్తాలు తీసుకున్నదని.. ఆ బస్తాలతో ఇంటికి వెళ్తుంటే పోలీసులు ఆపి, ఆ మహిళ మీద నాన్ బెయిలబుల్ కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వంలో యూరియా బస్తాలు తీసుకుంటే, ఏదో మర్డర్ చేసినట్టు మహిళా రైతులు అని కూడా చూడకుండా నాన్ బెయిలబుల్ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని కేటీఆర్ అన్నారు. ఏడాదికి బీసీల సంక్షేమానికి రూ.20వేల కోట్ల బడ్జెట్ పెడతానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం చేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని కేటీఆర్ విమర్శించారు. కరోనా సమయంలో కూడా కేసీఆర్ సంక్షేమ పథకాలను మాత్రం ఆపలేదని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందని స్పష్టం చేశారు. మేం ఎవరితోనూ కలిసే ప్రసక్తే లేదని తెలిపారు. లంకె బిందెలు, గల్లా పెట్టెలు కాదు.. ప్రభుత్వాన్ని నడపడానికి దమ్ము ఉండాలని అన్నారు. చేతకాని వాళ్లు నడిపితే పరిపాలన ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యాక మన కష్టాలన్నీ తొలగిపోతాయని ధీమా వ్యక్తం చేశారు.

# గంగైకొండ చోళపురం ఆలయాన్ని సందర్శించిన ప్రధాని మోదీ



ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడు పర్యటనలో భాగంగా గంగైకొండ చోళపురం ఆలయాన్ని సందర్శించారు. ఆదివారం రాజేంద్ర చోళుడి జయంతి సందర్భంగా ఈ పర్యటన జరగడం విశేషం.ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడు పర్యటనలో భాగంగా గంగైకొండ చోళపురం ఆలయాన్ని సందర్శించారు. ఆదివారం రాజేంద్ర చోళుడి జయంతి సందర్భంగా ఈ పర్యటన జరగడం విశేషం. మాల్దీవుల పర్యటన ముగించుకున్న ఆయన శనివారం రాత్రి తమిళనాడులోని తూత్తుకూడికి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు.దక్షిణ భారతదేశంలో అతిపెద్ద శివాలయాల్లో ఒకటి గంగైకొండ చోళపురం ఆలయం. ఆదివారం ఉదయం స్వామి దర్శనానికి సంప్రదాయ పంచెకట్టులో ప్రధాని మోదీ వచ్చారు. ఆలయ పూజారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి మోదీ హారతి ఇచ్చారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆది తిరువతైరై ఉత్సవాల్లో ప్రధాని పాల్గొన్నారు.తమిళనాడు పర్యటన సందర్భంగా రూ.450 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తూత్తుకూడి విమానాశ్రయంలో విస్తరించిన కొత్త టెర్మినల్‌ను కూడా శనివారం ప్రధాని మోదీ ప్రారంభించారు. రాష్ట్రంలో రూ.4,900 కోట్లతో పూర్తిచేసిన వివిధ రహదారులు, రైల్వే మార్గాలను ఆయన జాతికి అంకితం చేశారు.

# వన దుర్గ భవాని సన్నిధిలో..

ఏడుపాయలలో భక్తుల సందడి ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తుల రాక పెరిగే అవకాశం ఉండటంతో పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని సన్నిధిలో భక్తులుకి ఎలాంటి ఇబ్బందులు



ఎదురవకుండా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, బోనాలు సమర్పించారు. ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తుల రాక పెరిగే అవకాశం ఉండటంతో వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసుల బృందం తగిన బందోబస్తు చర్యలు చేపట్టింది.

# గిరిజన మహిళలతో కలిసి డ్యాన్స్ చేసిన రష్మిక.



.పేరుకు కన్నడ కుట్టి అయితన తెలుగు ప్రేక్షకులలో ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకుంది రష్మిక మందన్న. ఇండస్ట్రీకి అడుగుపెట్టిన కొద్ది కాలంలోనే స్టార్ హీరోయిన్లతో సమానంగా క్రేజ్ తెచ్చుకోవడం అంటే మాటలు కాదు. రష్మిక తన డెబ్యూ సినిమాతోనే తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చోటు దక్కించుకుంది. నాగ శౌర్య సరసన 'ఛలో' సినిమాతో తొలి అడుగు వేసిన రష్మిక, ఆ సినిమాతోనే తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. ఆ వెంటనే 'గీతా గోవిందం' తో స్టార్ స్టేటస్‌ను సొంతం చేసుకుంది. తర్వాత వరుసగా 'సరిలేరు నీకెవ్వరు', 'భీష్మ', 'పుష్ప', 'సీతారామం' లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో తన దూకుడు కొనసాగించింది.రష్మిక ఏ సినిమా ఒప్పుకున్నా అది హిట్ అవుతుందన్న నమ్మకం ఇప్పుడు ఇండస్ట్రీలో ఉంది. గత రెండేళ్లలో ఆమె కెరీర్ గ్రాఫ్ అమాంతం ఎగబాకింది. ఆమె చేసిన సినిమాలు వందల కోట్ల వసూళ్లు రాబడుతూ, అందరిని ఆశ్చర్యపరుస్తున్నాయి. 'యానిమల్', 'పుష్ప 2', 'ఛావా' వంటి భారీ ప్రాజెక్టులతో ప్యాన్ ఇండియా రేంజ్‌లో దూసుకెళ్తోంది. తాజాగా రష్మిక మరో పవర్‌ఫుల్ ప్రాజెక్ట్‌ను ఒప్పుకుంది. 'మైసాస అనే సినిమాని ఓకే చేయగా, ఈ చిత్రం లేడీ ఓరియెంటెడ్ ప్యాన్ ఇండియా మూవీగా రూపొందుతోంది. ఐదు భాషల్లో విడుదల కానున్న ఈ సినిమాలో రష్మిక ఓ యోధురాలు పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. ఆమె పాత్ర చాలా శక్తివంతంగా ఉండబోతోందన్న టాక్ సినీ వర్గాల్లో వినిపిస్తోంది.రవీంద్ర పూలే దర్శకత్వం వహించనున్న ఈ సినిమాని ఆదివారం (జులై 27) పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్ లో నిర్వహించిన ఈ వేడుకలో రష్మిక గిరిజన మహిళలతో కలిసి డ్యాన్స్ చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట సందడి చేస్తోంది. ఇప్పటికే రష్మిక తెలుగులో 'గర్ల్‌ఫ్రెండ్', హిందీలో 'థామా' వంటి సినిమాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు 'మైసా' కూడా లైన్‌లోకి రావడంతో, ఆమె కెరీర్‌లో మరో కీలక మలుపు తిరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.ద

# గోవా నుంచి అక్రమంగా మద్యం.. టోల్ ప్లాజా వద్ద గంజాయి సీజ్



గోవా నుంచి హైదరాబాద్ వస్తున్న ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేయగా.. ఓ ట్రావెల్స్ బస్సులో అక్రమ మద్యం తరలిస్తున్నట్లు గుర్తించారు.మునిపల్లి, జులై 27 : గోవా నుంచి హైదరాబాద్ తరలిస్తున్న 6.5 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ వినారెడ్డి తెలిపారు. ఆదివారం మునిపల్లి మండల పరిధిలోని కంకోల్ గ్రామ శివారులో గల ముంబై జాతీయ రహదారిపై ఉన్న డెక్కన్ టోల్ ప్లాజా వద్ద ఉన్నతాధికారుల ఆదేశాల సంబంధిత ఎక్సైజ్ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ వినారెడ్డి మాట్లాడుతూ.. గోవా నుంచి హైదరాబాద్ వస్తున్న ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేయగా.. ఓ ట్రావెల్స్ బస్సులో అక్రమ మద్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. 6.5 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు. కంకోల్ టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేపట్టి వాహనాలు తనిఖీ చేసే క్రమంలో జహీరాబాద్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న బైకుపై ఇద్దరు వ్యక్తులు 1250 గ్రాముల ఎండు గంజాయి తరలిస్తున్నట్టు గుర్తించారు.గంజాయితోపాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. గంజాయి తరలిస్తున్న శ్రీధర్, జెహోర అనే ఇద్దరు వ్యక్తులు హైదరాబాద్ పట్టణంలోని మూసాపేట్ ప్రాంతానికి చెందిన వారిగా ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ అలీమ్, కానిస్టేబుల్స్ యాదయ్య, మల్కయ్య, కరీం, ప్రహ్లాద రెడ్డి, ఉమాలు ఉన్నారు.

# ఆలయంలో పాము కలకలం.. భయంతో హడలిపోయిన భక్తులు..



ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి లోని రాహుకేతు ఆలయం లో పాము కలకలం రేగింది. ఆలయ ప్రాంగణంలోకి 7 అడుగుల పొడవున్న పాము ప్రవేశించడంతో భక్తులు హడలిపోయారు ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి లోని రాహుకేతు ఆలయం లో పాము కలకలం రేగింది. ఆలయ ప్రాంగణంలోకి 7 అడుగుల పొడవున్న పాము ప్రవేశించడంతో భక్తులు హడలిపోయారు. రాహుకేతు పూజలు జరిగే మండపం మెట్ల వద్ద పామును చూసిన భక్తులు భయంతో పరుగులు తీశారు.దాంతో ఆలయ అధికారులు అటవీ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న అటవీ సిబ్బంది ఆ పామును చాకచక్యంగా పట్టుకుని సంచిలో బంధించారు. దాన్ని సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిలేశారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద..



ఒక గేటు ఎత్తివేత ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో శ్రీశైలం ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దీంతో అధికారులు ప్రాజెక్టు ఒక గేటు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేశుల నుంచి శ్రీశైలానికి 90,692 క్యూసెక్కుల వరద వస్తున్నది.హైదరాబాద్: ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో శ్రీశైలం ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దీంతో అధికారులు ప్రాజెక్టు ఒక గేటు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేశుల నుంచి శ్రీశైలానికి 90,692 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో 1,12,976 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 26,744 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,917 క్యూసెక్కులు దిగువకు వెళ్తున్నది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.10 అడుగుల వద్ద ఉన్నది. అదేవిధంగా ప్రాజెక్టు గరిష్ఠ నీటి నిల్వ 215.80 టీఎంసీలకు గాను ఇప్పుడు 199.27 టీఎంసీలు ఉన్నాయి.కాగా, శనివారం రాత్రి భారీగా వరద ఉండటంతో అధికారులు రెండు గేట్లు ఎత్తివేశారు. అయితే ఆదివారం ఉదయానికి ప్రవాహం తగ్గడంతో ఒక గేటును మూసివేశారు. దీంతో ప్రస్తుతం ఒక గేటు గుండా 26,744 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఈ నెల 8న శ్రీశైలం డ్యామ్ గేట్లను మొదటిసారి ఎత్తిన విషయం తెలిసిందే. మొత్తం నాలుగు (6, 7, 8, 11) గేట్లను నీటిని విడుదల చేశారు. అనంతరం వరద తగ్గుముఖం పట్టడంతో గేట్లను మూసివేశారు.

# దేశంలోనే పేద రైతు.. వార్షిక ఆదాయం రూ.3గా ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ



ఒక రైతు వార్షిక ఆదాయం కేవలం రూ.3. ఈ మేరకు ఇన్‌కమ్ సర్టిఫికెట్‌లో పేర్కొన్నారు. అధికారులు జారీ చేసిన ఈ ఆదాయ ధృవీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అతడ్ని దేశంలోనే పేద రైతుగా నెటిజన్లు అభివర్ణించారు.భోపాల్: ఒక రైతు వార్షిక ఆదాయం కేవలం రూ.3. ఈ మేరకు ఇన్‌కమ్ సర్టిఫికెట్‌లో పేర్కొన్నారు. అధికారులు జారీ చేసిన ఈ ఆదాయ ధృవీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అతడ్ని దేశంలోనే పేద రైతుగా నెటిజన్లు అభివర్ణించారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. సత్నా జిల్లా కోఠి తహసీల్ పరిధిలోని నయాగావ్ గ్రామానికి చెందిన 45 ఏళ్ల రాంస్వరూప్ రైతు. ఆదాయ ధృవీకరణ పత్రం కోసం అతడు దరఖాస్తు చేశాడు. జూలై 22న తహసీల్దార్ సౌరభ్ ద్వివేది సంతకంతో ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ అయ్యింది. రైతు రామ్‌స్వరూప్ వార్షిక ఆదాయాన్ని రూ.3గా ఇందులో పేర్కొన్నారు. ఈ సర్టిఫికెట్ ప్రకారం రాంస్వరూప్ నెలకు 25 పైసలు సంపాదిస్తున్నట్లు తెలుస్తున్నది.కాగా, ఈ ఆదాయ ధృవీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో విమర్శలు వెల్లువెత్తాయి. మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మండిపడింది. 'మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ పాలనలో, భారతదేశంలో అత్యంత పేద వ్యక్తిని మేం కనుగొన్నాం. వార్షిక ఆదాయం కేవలం రూ.3!, ఇది షాకింగ్ కాదా? ప్రజలను పేదలుగా మార్చే లక్ష్యం? ఎందుకంటే ఇప్పుడు కుర్చీ కూడా కమీషన్ తింటున్నది' అని ఆరోపించింది.మరోవైపు ఈ ఇన్‌కమ్ సర్టిఫికెట్‌పై విమర్శలు రావడంతో సంబంధిత అధికారులు స్పందించారు. 'క్లరికల్ ఎర్రర్' వల్ల ఇలా జరిగిందని వివరణ ఇచ్చారు. కొత్త ఆదాయ ధృవీకరణ పత్రాన్ని జూలై 25న జారీ చేశారు. రాంస్వరూప్ వార్షిక ఆదాయం రూ.30,000గా అందులో పేర్కొన్నారు. అంటే ఆ రైతు నెల సంపాదన రూ.2,500కు పెరిగింది.ద

# మీది ప్రజా ప్రభుత్వం కాదు..



ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు.. ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం అని మండిపడ్డారు.ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్హైదరాబాద్ : కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు.. ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం అని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ గురుకుల పాఠశాలలో చోటు చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు.ఆర్ఎస్ పార్టీ అంటే ఇంత భయమైనప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొని పాలన చేయవచ్చు కదా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం. మీ కాంగ్రెస్ పాలన చూసి తెలంగాణలో పెళ్లయిన జంటలు పిల్లలను కనడానికి కూడా జంకుతున్నరు. ఇప్పటికే కన్న బిడ్డలను మీ బడులకు పంపడానికి భయపడుతున్నరు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.మీరు మాత్రం ఇవేమీ పట్టనట్టుగా మా భావితరాల భవిష్యత్తును బొంద పెట్టి 'ఆంధ్ర' బీజేపీ కాంట్రాక్టర్ సీయం రమేష్ తో కలసి భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తమంటున్నరు! కేవలం మీ నలుగురు అన్నదమ్ముల భవిష్యత్ బాగుంటే చాలా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.

# ఫోక్ సింగర్ మధుప్రియ ఇంట్లో సందడి ఘనంగా చెల్లి శ్రుతి ప్రియ నిశ్చితార్థం !



ప్రముఖ ఫోక్ సింగర్ మధు ప్రియ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన మధుప్రియ, 'ఆడపిల్లనమ్మా' పాటతో చిన్న వయస్సులోనే పాపులారిటీ సంపాదించింది.ప్రముఖ ఫోక్ సింగర్ మధు ప్రియ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన మధుప్రియ, 'ఆడపిల్లనమ్మా' పాటతో చిన్న వయస్సులోనే పాపులారిటీ సంపాదించింది. అప్పటినుంచి ఆమె ఫోక్ సంగీతంలో తనదైన ముద్ర వేసింది. 2011లో సినిమా రంగంలోకి అడుగు పెట్టిన మధుప్రియ, 'దగ్గరగా దూరంగా' చిత్రంలోని 'పెద్దపులి' పాటతో తెరంగేట్రం చేసింది. అనంతరం ఫిదా, భీష్మ, సరిలేరు నీకెవ్వరు, బంగార్రాజు, లైలా, సాక్ష్యం, టచ్ చేసి చూడు, నేల టికెట్ వంటి పలు హిట్ చిత్రాల్లో పాటలు పాడింది.టీవల విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంలోని 'గోదారి గట్టుమీద' పాటను మధుప్రియ పాడగా, ఇది శ్రోతలను ఎంతగా ఆకట్టుకున్నదో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.అయితే 18ఏళ్ల వయసులో మధుప్రియ శ్రీకాంత్ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. కానీ వివాహం అనంతరం కొన్ని కారణాల వల్ల విడాకులు తీసుకుని, ప్రస్తుతం తల్లిదండ్రులతో కలిసి జీవితం సాగిస్తోంది. ఇప్పుడు చెల్లి పెళ్లితో మళ్లీ కుటుంబంలో సందడి వాతావరణం నెలకొంది.ఈ వేడుకతో మధుప్రియ కుటుంబం ఆనందోత్సాహంగా ఉందని తెలుస్తుంది. త్వరలోనే శ్రుతి ప్రియ-సుమంత్ పెళ్లి వేడుకకు సంబంధించి మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.ఇంట్లో ఈ శుభకార్యం సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. మధుప్రియ సోదరి శ్రుతి ప్రియ, సుమంత్ పటేల్ అనే యువకుడితో త్వరలో పెళ్లిపీటలెక్కనుంది. తాజాగా వీరిద్దరి నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని మధుప్రియ వ్యక్తిగతంగా పర్యవేక్షించి, చెల్లికి గ్రాండ్‌గా నిశ్చితార్థం జరిపించింది. నిశ్చితార్థ వేడుకకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తన చెల్లి శ్రుతి ప్రియ, మరిది సుమంత్ లను చూసి మురిసిపోయిన మధుప్రియ.. ఫైనల్లీ.. చెల్లి, మరిది.. మిమ్మల్ని ఇలా చూడడం ఎంతో ఆనందంగా ఉంది అంటూ తన భావాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ ఫొటోలను చూసిన అభిమానులు, నెటిజన్లు జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# గాజా నుంచి టర్కీకి పారిపోయి మరో వ్యక్తిని పెళ్లి చేసుకున్న హమాస్ చీఫ్ భార్య



గాజా లోని హమాస్ ఉగ్రవాదుల స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఇజ్రాయెల్ సేనల దాడుల్లో హమాస్ చీఫ్ యహ్యా సిన్వర్ సహా కీలక ఉగ్రవాదులు చనిపోయారు.: గాజా లోని హమాస్ ఉగ్రవాదుల స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఇజ్రాయెల్ సేనల దాడుల్లో హమాస్ చీఫ్ యహ్యా సిన్వర్ సహా కీలక ఉగ్రవాదులు చనిపోయారు. గత ఏడాది అక్టోబర్‌లో యహ్యా సిన్వర్‌ను ఇజ్రాయెల్ బలగాలు తుదముట్టించాయి. అయితే సిన్వర్ హత్యకు ముందే యహ్యా సిన్వర్ భార్య పరారైందని తాజాగా తెలిసింది.యహ్యా సిన్వర్ భార్య సమర్ ముహమ్మద్ అబు జమార్ ప్రస్తుతం టర్కీలో రహస్యంగా జీవిస్తోందని సమాచారం. సిన్వర్ మరణించడానికి చాలా ముందుగానే సమర్ తన పిల్లలతో కలిసి దొంగ పాస్ పోర్టుతో దేశం దాటినట్లు గాజాలోని హమాస్ వర్గాలు వెల్లడించాయి. గాజాలోని స్మగ్లింగ్ ముఠా సమర్‌ను రఫా బార్డర్ గుండా ఈజిప్ట్‌లోకి చేర్చిందని తెలిసింది. సాధారణంగా ఇలా మనుషులను అక్రమంగా సరిహద్దులు దాటించేందుకు స్మగ్లింగ్ ముఠాలు పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తాయని, సాధారణ గాజా మహిళకు అంతమొత్తం చెల్లించే స్తోమత ఉండదని, ఈ విషయమే సమర్ పరారైన విషయాన్ని బయటపెట్టిందని అక్కడి మీడియా తెలిపింది.గాజాకు చెందిన ఓ సామాన్య మహిళ పాస్‌పోర్టుతో సమర్ తన పిల్లలను తీసుకుని దేశం దాటిందని, తొలుత ఈజిప్టులోకి, అక్కడి నుంచి తుర్కియేలోకి ప్రవేశించిందని మీడియా పేర్కొంది. ఆ తర్వాత అక్కడి వ్యక్తిని వివాహం చేసుకుని, అక్కడే జీవిస్తోందని వెల్లడించింది. ఈ మొత్తం వ్యవహారం హమాస్ ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా పనిచేసే నెట్ వర్క్ సాయంతో జరిగిందని పేర్కొంది.

# శతకంతో కదం తొక్కిన గిల్.. కోహ్లీ, గవాస్కర్ రికార్డు సమం



కెప్టెన్‌గా తొలి సిరీస్‌లోనే పరుగుల వరద పారిస్తున్న భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాంచెస్టర్ టెస్టులోనూ శతకంతో కదం తొక్కాడు. కెప్టెన్‌గా తొలి సిరీస్‌లోనే పరుగుల వరద పారిస్తున్న భారత కెప్టెన్ శుభ్‌మన్ గిలమాంచెస్టర్ టెస్టులోనూ శతకంతో కదం తొక్కాడు. నాలుగో రోజు నుంచి ఓపికగా క్రీజులో నిలిచిన అతడు.. ఐదో రోజు తొలి సెషన్‌లో సెంచరీ సాధించాడు. క్రిస్ వోక్స్ ఓవర్లో డబుల్స్.. ఆ తర్వాత సింగిల్ తీసి ఈ సిరీస్‌లో నాలుగోసారి మూడంకెల స్కోర్ అందుకున్నాడు గిల్. కేఎల్ రాహుల్ ఔటయ్యాక వాషింగ్టన్ సుందర్(10)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన సారథి.. జట్టు స్కోర్ 200 దాటించాడు. ఇంకా ఇండియా 101 రన్స్ వెనకబడే ఉంది.తద్వారా ఒకే సిరీస్‌లో నాలుగు సెంచరీలతో విరాట్ కోహ్లీ, సునీల్ గవాస్కర్ రికార్డు సమం చేశాడీ హిట్టర్. కెప్టెన్‌గా బ్రాడ్‌మన్, సునీల్ గవాస్కర్ ఒకే సిరీస్‌లో నాలుగు సెంచరీలు బాదారు. ఆ తర్వాత ఎందరో గొప్ప ఆటగాళ్లు వచ్చినా.. గిల్ తరహా విధ్వంసంతో ఈ అరుదైన క్లబ్‌లో చోటు సంపాదించలేకపోయారు. భారత ఆటగాళ్ల విషయానికొస్తే.. గవాస్కర్, విరాట్ కోహ్లీ, యశస్వీలు అతడి కంటే ముందు ఈ ఘనత సొంతం చేసుకున్నారు.

### సారథిగా 700 రన్స్

బర్మింగ్‌హమ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలతో కదం తొక్కి సంచలనం సృష్టించిన గిల్.. మరో రికార్డు నెలకొల్పాడు. మాంచెస్టర్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో జట్టును గట్టెక్కించే ఇన్నింగ్స్ ఆడుతున్న సారథి.. 700 రన్స్‌తో చరిత్రకెక్కాడు. ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక రన్స్ కొట్టిన మొట్ట మొదటి భారత కెప్టెన్‌గా గిల్ అవతరించాడు. ఆటగాడిగా చూస్తే.. ఈ ఘనత సాధించినా నాలుగో ఇండియన్‌గా రికార్డు తన పేరిట రాసుకున్నాడీ యువ నాయకుడు.మాంచెస్టర్ టెస్టులో పీకల్లోతు కష్టాల్లో పడిన జట్టును ఆదుకునే పనిలో పడిన గిల్ అర్ధ శతకంతో రాణించాడు. ఈ సిరీస్‌లో 700 పరుగులకు చేరువైన అతడు.. లెజెండ్ సునీల్ గవాస్కర్ రికార్డు బద్ధలు కొట్టాడు. ఇక కెప్టెన్‌గా ఏడొందలకు పైగా రన్స్ చేసిన దిగ్గజాల సరసన నిలిచాడు గిల్. అతడి కంటే ముందు డాన్ బ్రాడ్‌మన్ గ్యారీఫీల్డ్ సోబర్స్, గ్రెగ్ ఛాపెల్, డేవిడ్ గోవర్, గ్రాహమ్ గూచ్, గ్రేమ్ స్మిత్‌లు ఈ మైలురాయిని సాధించారు

# రెండొందలు కొట్టినా తప్పని ఓటమి.. సిరీస్‌తో పాటు పరువూ గోవిందా..!




ప్రపంచ క్రికెట్‌లో వెస్టిండీస్ ఒకప్పుడు ఎంతో భయంకరపమైన జట్టు. హిట్టర్లతో, ఆల్‌రౌండర్లతో నిండిన విండీస్ రెండుపర్యాయాలు పొట్టి వరల్డ్ కప్ ఛాంపియన్ కూడా. అలాంటి టీమ్ ఇప్పుడు ఒక్కటంటే ఒక్క విజయం కోసం అపసోపాలు పడుతోంది. ప్రపంచ క్రికెట్‌లో వెస్టిండీస్ ఒకప్పుడు ఎంతో భయంకరపమైన జట్టు. హిట్టర్లతో, ఆల్‌రౌండర్లతో నిండిన విండీస్ రెండుపర్యాయాలు పొట్టి వరల్డ్ కప్‌ఛాంపియన్ కూడా. అలాంటి టీమ్ ఇప్పుడు ఒక్కటంటే ఒక్క విజయం కోసం అపసోపాలు పడుతోంది. సిరీస్ పోతే పోయింది కనీసం ఒక్క మ్యాచ్ అయినా గెలిస్తే చాలు పరువు దక్కుతుంది అనే పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఇప్పటికే ఆస్ట్రేలియా ధాటికి మూడు టీ20ల్లో మట్టికరిచిన షాయ్ హోప్ సేన నాలుగో పోరులోనూ చతికిలపడింది.స్వదేశంలో ఏ జట్టైనా పులిలా గర్జిస్తూ.. ప్రత్యర్థుల భరతం పడుతుంది. కానీ, వెస్టిండీస్ మాత్రం చెత్త ఆటతో వరుసగా సిరీస్‌లు సమర్పించుకుంటోంది. ఇదివరకూ సొంతగడ్డపై ఇంగ్లండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురైన విండీస్ ఇప్పుడు ఆసీస్ చేతిలోనూ అదే అవమానానికి చేరువలో ఉంది. టిమ్ డేవిడ్ విధ్వంసక సెంచరీతో మూడో టీ20లో జయభేరి మోగించిన కంగారూ జట్టు.. నాలుగో మ్యాచ్‌లోనూ కరీబియన్ సైన్యాన్ని చిత్తు చేసింది.సెయింట్ కిట్స్‌లో జరిగిన గేమ్‌లో రొవ్‌మన్ పావెల్(28), రొమారియో షెఫర్డ్(28)లతో పాటు అందరూ సమిష్టిగా రాణించగా 205 రన్స్ కొట్టింది విండీస్. ఈ మ్యాచ్ అయినా గెలిచి పరువు కాపాడుకుందామనుకున్న హోప్ బృందం ఆశలు ఆడియాసలయ్యాయి.భారీ ఛేదనలో కామెరూన్ గ్రీన్(55 నాటౌట్), వికెట్ కీపర్ జోష్ ఇంగ్లిస్(51) లు చెలరేగి ఆడి లక్ష్యాన్ని కరిగించారు. ఇంగ్లిస్ ఔటయ్యాక అరోన్ హార్డీ(23) ధనాధన్ ఆడడంతో 19.2 ఓవర్లలో ఏడు వికెట్ల తేడాతో ఆసీస్ గెలుపొందింది. ఇరుజట్ల మధ్య చివరిదైన ఐదో టీ20 జూలై 28న జరుగనుంది.ద

# తొలి సెషన్‌లో షాకిచ్చిన స్టోక్స్..




సెంచరీ చేజార్చుకున్న రాహుల్ మాంచెస్టర్ టెస్టులో పట్టుదలగా ఆడుతున్న కేఎల్ రాహుల్(90) కీలక ఇన్నింగ్స్‌కు తెరపడింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(90 నాటౌట్)తో కలిసి జట్టును ఆదుకునే పనిలో ఉన్న అతడిని బెన్ స్టోక్స్ వెనక్కి పంపాడు. తొలి సెషన్‌లో షాకిచ్చిన స్టోక్స్.. సెంచరీ చేజార్చుకున్న రాహుల్: మాంచెస్టర్ టెస్టులో పట్టుదలగా ఆడుతున్న కేఎల్ రాహుల్(90) కీలక ఇన్నింగ్స్‌కు తెరపడింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(90 నాటౌట్)తో కలిసి జట్టును ఆదుకునే పనిలో ఉన్న అతడిని బెన్ స్టోక్స్ వెనక్కి పంపాడు. ఎల్బీగా ఔట్ చేసి భారత్‌ను దెబ్బ కొట్టాడు. దాంతో, మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ప్రస్తుతం వాషింగ్టన్ సుందర్(2 నాటౌట్) జతగా గిల్ స్కోర్ బోర్డును నడిపిస్తున్నడు. భారత్ స్కోర్.. 191/3. ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 120 పరుగులు వెనకబడి ఉంది.అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో కీలకమైన మాంచెస్టర్ టెస్టులో భారత జట్టు పోరాడుతోంది. నాలుగో రోజు ఆఖరి సెషన్‌లో ఇంగ్లండ్ బౌలర్లను సమర్ధంగా ఎదుర్కొన్న కెప్టెన్ గిల్(90 నాటౌట్), కేఎల్ రాహుల్(90)లు వికెట్ పడనీయలేదు. ఓపికగా ఆడిన ఈ ఇద్దరూ 173 పరుగుల భాగస్వామ్యంతో డ్రాపై అంచనాలు పెంచారు. అయితే.. ఓవర్ నైట్ స్కోర్‌తో ఐదో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్‌కు బెన్ స్టోక్స్ ఊహించని షాక్ ఇచ్చాడు. లో బౌన్స్ అయిన బంతితో రాహుల్‌ను ఎల్బీగా ఔట్ చేశాడు.తొలి ఇన్నింగ్స్‌లో జో రూట్(150), బెన్ స్టోక్స్(141) విధ్వంసక శతకాలతో ఇంగ్లండ్ భారీ స్కోర్ చేసింది. భారత బ్యాటర్లు తడబడిన చోట రన్ ఫెస్ట్ చేసుకున్న ఆతిథ్య జట్టు.. 311 పరుగుల ఆధిక్యం సంపాదించింది. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభంలోనే క్రిస్ వోక్స్ ధాటికి మొదటి ఓవర్లోనే రెండు వికెట్లు కోల్పోయింది టీమిండియా. వరుస బంతుల్లో యశస్వీ జైస్వాల్(0), సాయి సుదర్శన్(0)లను డకౌట్ చేసి.. ఇంగ్లండ్‌ను జోష్‌లో నింపాడు. అదే ఉత్సాహంతో మరో రెండు వికెట్లు తీయాలనుకున్న.. స్టోక్స్ బృందం ఆశలపై రాహుల్, గిల్ సమయోచిత బ్యాటింగ్‌తో నీళ్లు చల్లారు.

# రోజూ ఒక కప్పు మోతాదులో క్యాప్సికంను తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?

ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యంపై అంతగా శ్రద్ధ చూపించడం లేదు. సాయంత్రం అయిందంటే చాలు, అనారోగ్యకరమైన ఆహారాలనే తింటున్నారు. వేడి వేడి స్నాక్స్ అందుబాటులో ఉంటున్నాయి కనుక ఆరోగ్యకరమైన ఆహారాల జోలికి వెళ్లడం లేదు.



ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యంపై అంతగా శ్రద్ధ చూపించడం లేదు. సాయంత్రం అయిందంటే చాలు, అనారోగ్యకరమైన ఆహారాలనే తింటున్నారు. వేడి వేడి స్నాక్స్ అందుబాటులో ఉంటున్నాయి కనుక ఆరోగ్యకరమైన ఆహారాల జోలికి వెళ్లడం లేదు. అయితే చిరుతిళ్లను ఎప్పుడో ఒకసారి తింటే ఫర్వాలేదు. కానీ రోజూ తింటే మాత్రం అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆరోగ్యకరమైన ఆహారాలను రోజూ తినాలని వారు సూచిస్తున్నారు. అలాంటి వాటిల్లో క్యాప్సికం కూడా ఒకటని చెప్పవచ్చు. ఇది పలు రకాల రంగుల్లో లభిస్తుంది. కానీ మనం ఎక్కువగా ఆకుపచ్చ రంగులో ఉండే క్యాప్సికంనే వంటల్లో వాడుతాం. అయితే ఇందులో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. క్యాప్సికంను పెనంపై కాస్త నెయ్యి లేదా బటర్‌తో వేయించి రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు.

### రోగ నిరోధక శక్తికి..

క్యాప్సికంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి సైతం త్వరగా కోలుకుంటారు. క్యాప్సికంలో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. చర్మం కాంతివంతంగా మారేలా చేస్తుంది. దీంతో ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి. ముఖానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. క్యాప్సికంను తినడం వల్ల గాయాలు, పుండ్లు సైతం త్వరగా నయమవుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి వల్ల మనం తినే ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్త హీనత తగ్గుతుంది, రక్తం వృద్ధి చెందుతుంది.

### కళ్ల ఆరోగ్యానికి..

క్యాప్సికంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌పై పోరాటం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. క్యాప్సికంను తింటే వాపులు, నొప్పులు సైతం తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉండేవారికి మేలు జరుగుతుంది. క్యాప్సికంలో కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి కనుక దీన్ని తింటే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. ముఖ్యంగా క్యాప్సికంలో ఉండే లుటీన్, జియాజాంతిన్ అనే సమ్మేళనాలు కళ్లను ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కళ్లను రక్షిస్తాయి. దీంతో వయస్సు మీద పడడం కారణంగా కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు.

### గుండెకు మేలు చేస్తుంది..

క్యాప్సికంను తింటే గుండె ఆరోగ్యానికి సైతం మేలు చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె పోటు రాకుండా ఉంటుంది. ముఖ్యంగా హైబీపీ ఉన్నవారు రోజూ క్యాప్సికంను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. క్యాప్సికంలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఫైబర్ ఉంటుంది. కనుక దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు రోజూ క్యాప్సికంను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. ఇలా క్యాప్సికంతో అనేక లాభాలను పొందవచ్చు.

# రోజూ పరగడుపునే 2 తులసి ఆకులను నమిలి తినడం మరిచిపోకండి.. ఎందుకంటే..?

సాధారణంగా చాలా మంది ఇండ్లలో తులసి చెట్టు ఉంటుంది. హిందువులు తులసి చెట్టును పవిత్రంగా భావించి పూజలు కూడా చేస్తుంటారు. అయితే ఆయుర్వేదంలో తులసికి ఎంతో ప్రాధాన్యతను కల్పించారు.సాధారణంగా చాలా మంది ఇండ్లలో తులసి చెట్టు ఉంటుంది. హిందువులు తులసి చెట్టును పవిత్రంగా భావించి పూజలు కూడా చేస్తుంటారు. అయితే ఆయుర్వేదంలో తులసికి ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. దీన్ని క్వీన్ ఆఫ్ హెర్బ్స్‌గా పిలుస్తారు. ఈ మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. పలు ఆయుర్వేద ఔషధాలను తయారు చేయడంలోనూ తులసి ఆకులను ఉపయోగిస్తారు. తులసి ఆకులను 2 లేదా 3 తీసుకుని రోజూ ఉదయం పరగడుపునే నమిలి తింటుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. తులసి ఆకుల్లో అడాప్టొజెనిక్ గుణాలు ఉంటాయి. అంటే ఈ ఆకులను తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట ప్రశాంతంగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

### సీజనల్ వ్యాధులకు చెక్..

తులసి ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధికంగా ఉంటుంది. యూజినాల్ అనే సమ్మేళనం కూడా అధికంగానే ఉంటుంది. అందువల్ల తులసి ఆకులు యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. ఈ ఆకులను తింటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లు, రోగాలను తగ్గిస్తుంది. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి సైతం త్వరగా కోలుకుంటారు. తులసి ఆకులతో తయారు చేసే ఔషధాలను శ్వాసకోశ సమస్యలను తగ్గించేందుకు సైతం ఉపయోగిస్తున్నారు. ఈ ఆకులను తింటే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాసనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. ఆస్తమా ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి.



### డయాబెటిస్ ఉన్నవారికి..

తులసి ఆకులను పరగడుపునే తింటుంటే జీర్ణశక్తి పెరుగుతుంది. ఈ ఆకులను తినడం వల్ల పలు జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. దీంతో అజీర్తి ఏర్పడదు. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. తులసి ఆకులను తినడం వల్ల శరీరంలో ఉన్న వ్యర్థాలు బయటకు పోతాయి. ముఖ్యంగా జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలను శరీరం సులభంగా బయటకు పంపిస్తుంది. దీంతో శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఈ ఆకులను పరగడుపునే తింటుంటే మలబద్దకం తగ్గుతుంది. షుగర్ ఉన్నవారికి తులసి ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో ఉండే సమ్మేళనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచేలా చేస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు రోజూ ఈ ఆకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

### దంతాలు, చిగుళ్లకు..

తులసి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అధికంగా ఉన్న కారణంగా గుండెకు ఎంతో మేలు చేస్తాయి. కొలస్ట్రాల్ లెవల్స్ తగ్గేలా చేస్తాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. తులసి ఆకులను నోట్లో వేసుకుని బాగా నమిలి తింటుంటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గిపోతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా ఆరోగ్యంగా మారుతాయి. తులసి ఆకులను తింటుంటే వీటిల్లో ఉండే యాంటీ

ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో చర్మ కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. చర్మం పునరుత్తేజం చెందుతుంది. చర్మం కాంతివంతంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఇలా తులసి ఆకులను తినడం వల్ల ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

# రోజ్‌మేరీ టీ గురించి ఎప్పుడైనా విన్నారా..?

**రోజూ ఈ టీని తాగితే ఎన్నో లాభాలు..!**



ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ మీరు తాగే టీ, కాఫీలకు బదులుగా హెర్బల్ టీలను తాగాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు అనేక రకాల హెర్బల్ టీలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ మీరు తాగే టీ, కాఫీలకు బదులుగా హెర్బల్ టీలను తాగాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు అనేక రకాల హెర్బల్ టీలు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే హెర్బల్ టీ అనగానే ఏ తరహా హెర్బల్ టీని సేవించాలా.. అని చాలా మంది ఆలోచిస్తుంటారు. అలాంటి వారికి ఇప్పుడు చెప్పబోయే టీ ఎంతో మేలు చేస్తుంది. అదే రోజ్‌మేరీ టీ. దీన్ని మనం బయట షాపుల్లో లేదా సూపర్ మార్కెట్‌లో కొనుగోలు చేయవచ్చు. అలాగే ఆన్‌లైన్‌లోనూ లభిస్తుంది. రోజ్‌మేరీ ఆకులతో ఈ హెర్బల్ టీ పొడిని తయారు చేస్తారు. దీని సహాయంతో టీ తయారు చేసి తాగితే అనేక లాభాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు. రోజ్‌మేరీ టీ లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ టీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.

### జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..

రోజ్‌మేరీ టీలో రోజ్‌మెరినిక్ యాసిడ్, కార్నోసిక్ యాసిడ్, కెఫియిక్ యాసిడ్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఫలితంగా గుండె పోటు, డయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. రోజ్‌మేరీ టీని రోజూ సేవించడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. ఈ టీలో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. ఇవి గ్యాస్, కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

### మెదడు పనితీరుకు..

రోజ్‌మేరీ టీని సేవించడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఈ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయి. మెదడు కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. వాపులు తగ్గిపోతాయి. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మెదడు చురుగ్గా మారి యాక్టివ్‌గా ఉంటుంది. ఈ టీలో అనేక పోషకాలు ఉంటాయి. అందువల్ల ఈ టీని సేవిస్తుంటే జుట్టు రాలడం తగ్గి జుట్టు ఒత్తుగా పొడవుగా పెరుగుతుంది. దృఢంగా మారుతుంది. చుండ్రు తగ్గిపోతుంది. ఇంకా ఎక్కువ ఫలితం లభించాలంటే మనకు రోజ్‌మేరీ ఆయిల్ కూడా లభిస్తుంది. దీన్ని జుట్టుకు నేరుగా అప్లై చేయవచ్చు. ఇలా చేస్తున్నా కూడా ప్రయోజనం ఉంటుంది.

### షుగర్ తగ్గేందుకు..

రోజ్‌మేరీ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌కు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. లివర్‌లో ఉండే టాక్సిన్లు బయటకు వెళ్లేలా చేస్తాయి. దీంతో లివర్ క్లీన్ అవుతుంది. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. రోజ్‌మేరీ టీలో కాంఫీన్, కార్నోసోల్ అనే సమ్మేళనాలు ఉంటాయి. అందువల్ల ఈ టీని సేవిస్తుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయని, ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుందని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు రోజూ ఈ టీని సేవిస్తుంటే షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. రోజ్‌మేరీ టీలో యాంటీ ప్లేట్‌లెట్ గుణాలు ఉంటాయి. అందువల్ల రక్త నాళాల్లో రక్తం గడ్డకట్టకుండా అడ్డుకోవచ్చు. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఇలా రోజ్‌మేరీ టీని రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.